# అనుబంధపు పాఠాలు

# అబ్రాహాము

# విశ్వాసపు పరీక్షలు

*మూల వాక్యము: ఆదికాండము 17:27-22:19*

బైబిలు విశ్వాసమునకు మంచి, సరళమైన నిర్వచనము ఏమై ఉంటుందంటే, "దేవుడు చెప్పినదాన్ని *అంగీకరించటం, దానిని నమ్మికతోను, ప్రేమతోను చేయడం.*" ఈ నిర్వచనము రెండు లేఖన భాగాలను వెలికి తెస్తుంది, హెబ్రీయులకు 11:1 మరియు రోమా 10:17.

హెబ్రీయులకు 11:1 విశ్వాసము యొక్క వర్ణనను యిస్తుంది: "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది." దేవుడు మనలను రక్షించుననియు, ప్రార్థనలకు బదులిచ్చుననియు, వాగ్దానములన్నిటిని ఆయన నెరవేర్చుననియు ఎదురు చూడడంలో విశ్వాసము మన హేతువును, మన ఆధారమునై యున్నదని ఈ వచనం అంటుంది. దేవుని యొక్క ఉనికి, ఆయన చిత్తశుద్ధియందలి ఆధారమైన నమ్మికను మనం విశ్వాసమని పిలుస్తాం.

రోమా 10:17 విశ్వాసం యొక్క మూలాన్ని మనకు ఉపదేశిస్తుంది. "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును." లేఖనములవలన విశ్వాసము రూపింపబడుతుందని ఈ వచనం స్థిరపరుస్తుంది. దేవుని వాక్యము వినడం విశ్వాసాన్ని తెస్తుంది. గనుక దేవుడు ఏమి చెప్పాడో దాన్ని అంగీకరించడంవలన మాత్రమే నిజమైన విశ్వాసం మనకు కలుగుతుంది.

విశ్వాసము, అభిప్రాయము, మరియు తెలివి అనేవాటి మధ్య వ్యత్యాసాన్ని చూడటానికి మార్గదర్శకులగు ప్రసంగీకులచే పాత ఉదాహరణ ఉపయోగించబడింది. నేను ఒక స్థానిక సంఘం ఎదుట నిలిచి మూచిన నా చేతినెత్తి, "నా చేతిలో ఏముందో మీరు ఊహించగలరా?" అని నేనన్నాననుకో నా చేతిలో తాళముందని ఒక సభ్యుడనవచ్చు. ఒక నాణెమును పట్టుకొన్నానని మరియొకడు అనవచ్చు, నా చేతిలో ఒక గుండీ ఉందని యింకనూ మరి యొకడు తలంచవచ్చు. ఈ జవాబులన్నీ మంచి ఊహలు – అయితే అవి కేవలము ఊహలు మాత్రమే. నా చేతిలో ఏముందో దానికి సంబంధించిన రుజువు ఏమి లేనందున వారు ఏమి చెప్పిన అవి కేవలం *ఊహలు* మాత్రమే. అవి దానికి మించినవి కావు.

నా చేతిలోనున్న వస్తువు ఒక చిన్న రాయి అని నేను చెప్పాననుకో. నేనేమి పట్టుకున్నానో నేను చెప్పినదాన్ని వారు విని, అంగీకరించి, నమ్మినట్లయితే అప్పుడు వారి అంగీకారము అభిప్రాయమునుండి విశ్వాసానికి వారిని తరలించుతుందని నేను చెప్పాను. వారికి విశ్వాసాన్ని కలిగించటానికి నా సాక్ష్యము రుజువును ప్రసాదిస్తుంది.

నా చేతిలో ఉన్న ఆ చిన్న రాతిని అప్పుడు వారికి చూపాననుకో. వారు దాన్ని చూడగానే, దాన్ని గూర్చిన సత్యాన్ని నేను వారికి తెలిపినట్లు వారెరుగుతారు. ఆ చిన్న రాతిని చూడడం అనేది వారి విశ్వాసాన్ని తెలివిగా మార్చుతుంది.

నా చేతిలో ఏముందో వారూహించినప్పుడు వారు తమ అభిప్రాయాలను తెలుపుతున్నారు. నా చేతిలో చిన్న రాయి ఉందని నేను చేసిన ప్రతిపాదనను వారంగీకరించి నప్పుడు వారు విశ్వాసానికి వచ్చారు. నా చేతిలో ఏముందో వారు చూచినప్పుడు వారి తెలివికి కదలి వచ్చారు. విశ్వాసము అభిప్రాయము కాదు, ఎందుకంటె అది సాక్ష్యంమీద ఆనుకొంటుంది. విశ్వాసమనేది తెలివి కాదు, ఎందుకంటె అది చూడని దానికి సంబంధించిన సాక్ష్యాన్ని అంగీకరిస్తుంది.

బైబిలు కేవలం విశ్వాసాన్ని నిర్వచించడమే కాదు, అది దాన్ని ప్రదర్శిస్తుంది కూడ. నిజమైన విశ్వాసానికి శ్రేష్ఠమైన ఆయన ఉదాహరణకు బైబిల్లో దేవుడు కోరుకున్న మనుష్యుడు అబ్రాహాము. అతని విశ్వాసాన్ని బట్టి అతడు "దేవుని స్నేహితుడని" పిలువ బడ్డాడు (యెషయా 41:8; యాకోబు 2:23). అతని విశ్వాస్యతనుబట్టి విశ్వాసులకు తండ్రిగా అతడు పేర్కొనబడ్డాడు. అంటే, విశ్వసించినవారందరు, ఒక విధంగా, అబ్రాహాము పిల్లలు అనబడతారు (రోమా 4:16; గలతీయులకు 3:7). అబ్రాహాము ద్వారా, విశ్వాసమునకు అర్థం ఏమిటో దేవుడు మనకు కనుపరచాడు.

విశ్వాసమువలన జీవించడం లేక మనము నడువవలసినవారమై ఉన్నందున (2 కొరింథీయులకు 5:7), అబ్రాహాము జీవితమువైపు చూచి విశ్వాసము గల వ్యక్తియై ఉండటం అంటే ఏమిటో గ్రహించుదాం. అబ్రాహాము మూడు పరీక్షలను ఎదుర్కొన్నాడు ఈ మూడు పరీక్షలు విశ్వాసము యొక్క భాగాలను ఉదహరిస్తాయ్.

## విడిచిపోవుటను గూర్చిన పరీక్ష

అబ్రాహాముకు తొలి పరీక్ష – లేక అబ్రాము అని అతడు మొదట తెలియబడ్డాడు – విడిచి వెళ్లే పరీక్ష. కల్దీయుల ఊరు మరియు హారాను అనే తన గృహములను విడిచి వెళ్లుమని అతనికి దేవుడు చెప్పాడు[1] (ఆదికాండము 11:27-31). మరొక స్థలానికి అతని నడిపింతునని దేవుడు వాగ్దానం చేశాడు. ఊరునుండి తన మొదటి పిలుపు క్రీ.పూ. 2165 ప్రాంతంగా చెప్పబడింది.[2] రమారమి పదునైదు ఏండ్ల తరువాత రెండవ పిలుపు హారానునుండి కావచ్చు.

అతడు మొదటిగా పిలువబడిన ఊరు అను పట్నం మెసొపొతమియాలో ఉంది. అది నాగరికతకు, విద్యకు, వర్తకానికి పేరుగాంచిన పట్టణమైయుంది. ఊరును విడిచి వెళ్లాలనే అబ్రాహాము యొక్క నిర్ణయము కఠినమైనదై ఉండవచ్చు.

పురావస్తు శాస్త్రవేత్తలు, ఊరులోని త్రవ్వకాల ద్వారా ఆ పట్టణము నాలుగు చదరపు మైళ్ల విస్తీర్ణమును, మూడులక్షల జనాభాయు ఉండినట్లు స్థాపించారు. ఊరు ప్రధాన మైనదియు నాగరికమైన పట్టణమైయుంది. చరిత్రయు, పురావస్తు శాస్త్రమును కలిసి ఊరులో నివసించినవారిలో ఎక్కువమంది ఉన్నత విద్యావంతులైనట్టు స్థాపించాయ్.

వారు గణితములోను, ఖగోళశాస్త్రంలోను, నేతలోను, రాళ్లపై చెక్కడంలోను ప్రవీణులై ఉన్నారు. దానికితోడు, ఒక విధమైన రాతను వారు ఉపయోగించారు. వారి వ్రాతల్లో కొన్నింటిని మట్టి పలకల మీద విడిచిపెట్టారు. ఆ పట్టణము యొక్క సామాజిక, నాగరిక, మతపరమైన జీవిత విధానాన్ని పునః నిర్మాణము చేయుటలో పురావస్తు శాస్త్రవేత్తలకు అవి బహు విలువైనవి. మతపరంగా, ఆ పట్టణం అతి దేవతా భక్తి కలిగి అనేక దేవతలను, ప్రత్యేకించి ప్రకృతి దేవతలను ఆరాధించువారు. ఊరు అను పట్టణానికి మధ్యలో పెద్ద ఆరాధన కేంద్రం లేక జిగ్గూరత్ అని పిలువబడే దేవాలయముంది. ఇక్కడ జనులు వారి ప్రధాన దేవతను నన్నా[3] అని పిలువబడే చంద్ర దేవతను ఆరాధించేవారు.

అబ్రాము తండ్రియైన తెరహు విగ్రహములను ఆరాధించినట్టు యెహోషువ 24:2 సూచిస్తుంది:

> యెహోషువ జనులందరితో ఇట్లనెను, "ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా చెప్పునదేమనగా - ఆదికాలమునుండి మీ పితరులు, అనగా అబ్రాహాముకును నాహోరుకును తండ్రియైన తెరహు కుటుంబికులు నది (యూఫ్రటీసు)[4] అద్దరిని నివసించి యితర దేవతలను పూజించిరి."

అబ్రాము దేవుడైన యెహోవాతో ఎప్పుడు పరిచయం కలిగియున్నాడో మనకు చెప్పబడలేదు కాని ఏదో ఒక సమయంలో ఆయనయందు అతడు బలీయముగాను, లోతుగాను నమ్మికయుంచాడు.

అబ్రాము దేవునిచే పిలువబడినప్పుడు అబ్రాము తెరహులు ఊరును విడిచిపెట్టారు. ఉత్తరంగా వారు ఆరువందల మైళ్లు ప్రయాణం చేసి హారానులో నివసింపసాగారు. తెరహు అబ్రామును హారానుకు తోడుకొని పోయినట్టు ఆదికాండము 11:31 అంటుంది. అబ్రాము ఊరునొద్ద తన మొదటి పిలుపును పొందినప్పుడు ఊరును విడిచిపెట్టునట్లు అతడు తెరహును ఒప్పింపవలసి ఉంటుంది. తెరహు ఆ తెగకు పితరుడైనందున, వారిని హారానుకు నడిపించియున్నారు. తన తండ్రియొక్క వయస్సు, ఆరోగ్యములనుబట్టి హారానులో నిలిచిపోవడానికి అబ్రాము అంగీకరించియుండవచ్చు తెరహు రెండువందల ఐదు ఏండ్లవాడై మృతి చెందువరకు అతడు హారానులో నివసించాడు (ఆదికాండము 11:32-12:3).

మొదటి పిలుపు వచ్చిన పదునైదు సంవత్సరముల తరువాత హారానునొద్ద దేవుడు అబ్రామును తిరిగి పిలిచాడు (ఆదికాండము 12:1-3). ఈ పిలుపుతో, పాత నిబంధనకు[5] కేంద్రంగా భావించబడిన వాగ్దానాన్ని దేవుడు అబ్రాముకు చేసాడు.

> యెహోవా, "నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువులయొద్దనుండియు నీ తండ్రి యింటినుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము. నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగానుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమియొక్క సమస్తవంశములు నీయందు ఆశీర్వదించ బడునని" అబ్రాముతో అనగా (ఆదికాండము 12:1-3).

తన దేశమునుండియు, తన బంధు జనమునుండియు, తన తండ్రి యింటనుండియు బయలు వెళ్లుమని దేవుడు ఆదేశించాడు. క్రమాన్ని గమనించు; ప్రతి ఒక్కటియు ఎక్కువైన త్యాగమును కనుపరుస్తున్నాయ్.

అబ్రాము పరీక్షలో నెగ్గాడా? లేఖనము యిలా అంటుంది, "... అబ్రాము వెళ్లెను" (ఆదికాండము 12:4). తనకు ప్రాముఖ్యమైనదనుకొన్న ప్రతిదాన్ని అబ్రాము విడిచిపెట్టాడు – దేశము, బంధు జనము, తండ్రి యింటివారు. అబ్రాము దేవుని ఆజ్ఞకు లోబడినప్పుడు డెబ్బది ఐదేండ్లవాడు (ఆదికాండము 12:4). హెబ్రీయులకు 11:8లో మనము యిలా చదువుతాం,

> అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్లెను. మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలువెళ్లెను.

తన సొంతమైనవాటిని సర్దుకొనడంలో, తన వ్రేళ్లను పెరికివేసికొనడంలో, తన స్వదేశాన్ని విడచిపెట్టడంలో, దేవుడు తనకు చూపిన దేశానికి వెళ్లడంలో అబ్రాహాము మనకు మంచి మాదిరియై ఉన్నాడు. విశ్వాసమంటే అది. ఆలాటి ప్రత్యుత్తరమివ్వడం ఎవరికైనా కష్టమే. తన పిలుపునకు అబ్రాహాము లోబడటం విశ్వాసాన్ని వ్యక్తపరచటంగా దేవుడు చూసాడు.

ఇక్కడ విశ్వాసులతో నడవడంలోని మొదటి భాగం "విడిచిపెట్టుటయైయుంది." అబ్రాము నడిగినట్లు దేవుడు మన స్వదేశాల్నుంచి వెళ్లిపొమ్మని మనలను అడుగలేదు. ఏదియెలాగున్నా, పాపపు దేశాన్ని విడిచి వాగ్దానం చేయబడిన నీతి దేశానికి తన్ను వెంబడించుమని మనలో ప్రతి ఒక్కరిని ఆయన అడిగారు.

పౌలు కొలస్సీలోని క్రైస్తవులకు వ్రాసిన ఉత్తరంలో ఈ "విడిచిపెట్టమనేది" ఎలా చూపబడిందో గమనించు:

> కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును. పూర్వము వారి మధ్య జీవించినప్పుడు మీరును వీటిని అనుసరించి నడుచుకొంటిరి. ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు (కొలొస్సయులకు 3:5-10).

వరుసగా హత్యలు చేసిన జఫ్రీ డామెర్‌ను కర్టీస్ బూత్ కన్వర్ట్ చేసాడు. ఓక్లహోమా సిటి ఫెడరల్ బిల్డింగ్‌ను పేల్చివేసినట్టు ఒప్పింపబడిన తిమోతి మెక్వేతో స్టడీ చేస్తున్నట్టు ఇటీవల నాకు చెప్పాడు. తీర్పు కొరకై డెనెవెర్‌కు తరలింపబడక ముందు తిమోతి పదిహేను పాఠాలను ముగించినట్టు అతడు నాతో చెప్పాడు. ఆ సమయంలో నేను

సహోదరుడు బూత్‌తో మాట్లాడాను. డెనెవెర్‌లో తన స్టడీస్ కొనసాగించడానికి తిమోతి అనుమతించబడతాడో లేదో తెలియదు. ఎందుకంటె ట్రైట్ సెక్యూరిటిలో అతడుంటాడు. బైబిలు కరస్పాండెన్స్ కోర్సు లాయరు అతనికి అందించునట్లును ఆ పాఠాలు పూరించి తిమోతి తనకు తిరిగి పంపేలా అనుమతింపబడేటట్లును తను ప్రార్థిస్తున్నట్టు అతడు చెప్పాడు. సహోదరుడు బూత్ యొక్క విన్నపానికి వచ్చిన ఫలితాన్ని నేను వినలేదు.

సువార్త అందరికి – అతి చెడ్డవారు, మధ్యస్థులు, శ్రేష్ఠులుగా భావింపబడేవారందరికి. అటు యూదులు అన్యజనులు కూడ విశ్వాసముచేత రక్షించబడతారు (అపొస్తలుల కార్యములు 15:9). అందరి రక్షణకొరకు విశ్వాసములో మారుమనస్సు చేర్చబడింది, పాప జీవితాన్ని "విడిచిపెట్టి" నీతిలోనికి దేవుని వెంబడించడం (అపొస్తలుల కార్యములు 17:30, 31). దేవుడు మనలో ఎవరినైన స్వీకరిస్తాడు, అయితే మనము ఆయన యొద్దకు విశ్వాసముతో రావాలి, పాపాన్ని విడచిపెట్టి ఆయనయందు మన నిరీక్షణను పెట్టుకొనేలా చేసే విశ్వాసము.

## నమ్మిక ఉంచుటను గూర్చిన పరీక్ష

అబ్రాము కనానుకు చేరుకున్నప్పుడు అతడు తన రెండవ పరీక్షను ఎదుర్కొన్నాడు, అది నమ్మికయుంచుటను గూర్చిన పరీక్ష. అబ్రామును దీవించుటకు దేవుడు వాగ్దానము చేసాడు. తన భవిష్యత్‌ను గూర్చి తికమక చెందినవాడై "ప్రభువైన యెహోవా నాకేమి యిచ్చిననేమి? నేను సంతానము లేనివాడనై పోవుచున్నానే" (ఆదికాండము 15:2). అబ్రాహాము కొరకైన తన సంకల్పములో అతని సంతతివారు భాగమైయుంటారని; అబ్రాము శారయిలకు ఒక కుమారుని ఆయన అనుగ్రహిస్తాడని చెప్పాడు.

> మరియు ఆయన వెలుపలికి అతని తీసికొని వచ్చి, "నీవు ఆకాశమువైపు తేరి చూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని" చెప్పి, "నీ సంతానము ఆలాగవునని చెప్పెను." అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను (ఆదికాండము 15:5, 6).

పాలస్తీనాను తనకు సొత్తుగా యిస్తానని కూడ దేవుడు అబ్రాహాముకు తెలిపాడు (ఆదికాండము 15:7). అది నిశ్చయమని తెలుసుకొనుటకు అబ్రాము ప్రభువైన యెహోవా, "నేను దీన్ని స్వతంత్రించుకొందునని నాకెట్లు తెలియును?" అని అడుగగా అబ్రాముతో నిబంధన చేయు కార్యకలాపమందు దేవుడు శ్రద్ధ కనుపరచాడు.

నరునితో దేవుని నిబంధనల యొక్క కథయే పాత నిబంధనయై ఉన్నది. అబ్రాముతో ఆయన నిబంధనను వ్యక్తపరచడానికి దేవుడు ఒక ఆచార్యకాండను ఉపయోగించెను. మూడు సంవత్సరముల పెయ్యను, మూడు సంవత్సరముల ఆడ మేకను, మూడు సంవత్సరముల పొట్టేలును, ఒక తెల్ల గువ్వను, ఒక పావురపు పిల్లను తీసికొనమని ఆయన అతనితో చెప్పెను. పెయ్యను, మేకను, పొట్టేలును నడుమనకు ఖండించుమని అతనికి తెలిపెను. తనకు చెప్పబడినట్టే అబ్రాము చేసాడు. వాటిని ఖండించి దాని

ఖండమునకు ఎదురుగా ఉంచెను. ప్రొద్దు గుంకి కటిక చీకటి పడినప్పుడు రాజుచున్న పొయ్యియు అగ్నిజ్వాలయును కనబడి ఆ ఖండముల మధ్య నడచిపోయెను (ఆదికాండము 15:7-17).

నిబంధన చేయుటలో ఈ పద్ధతి "నిబంధనను త్రుంచుట" అనే వ్యవహారానికి దారితీసియుండవచ్చు. "ఈ ఒడంబడికను నీవు నిలుపుకోనట్టయితే జంతువులవలె నీవును ఖండింపబడుదువు" అను భావన దీని అడుగు భాగాన ఉన్నట్టుంది. ఆదర్శముగా, యిరు వర్గాలు ఈ ఖండముల మధ్య నడువవలసియుంది. కాని ఈ సందర్భంలో నిబంధన చేస్తున్నవాడు దేవుడు. ఇది ఏక పక్ష నిబంధన గనుక ఆయన మాత్రమే వాటి మధ్య నడిచినట్టున్నాడు.

అబ్రాము ప్రయోజనముకొరకు దేవుడు ఈ క్రమం గుండా వెళ్లినట్టున్నాడు ఆయన గుణలక్షణములన్నియు పరిపూర్ణమైనవి. ఆయన వాక్యము సత్యము. అందులో ఏ చిన్న లోపము ఎన్నటికి ఉండదు. అది ఎవనికిని ఏమియు స్థాపింపనవసరముండదు. భూమి యొక్క పునాదులు ఎంత నిశ్చయముగా ఉన్నవో ఆయననుండి వచ్చిన ఏ వాగ్దానమైనను అంత నిశ్చయముగా ఉంది. అయితే అతని విశ్వాసమునకు దేవునినుండి సాక్ష్యముగా ఉండునట్లు దేవుడు ఈ ఆచారకాండ గుండా వెళ్లాడు.

రాబోవు కొన్ని సంవత్సరాలు అబ్రాము యొక్క పని దేవుని వాగ్దానమునందు నమ్మిక ఉంచుటయే. వెంటనే దేవుడు వారికి తమకు కుమారుని అనుగ్రహించాలని అబ్రాము శారయిలు తలంచినట్టున్నారు. ఆయన అలా చేయలేదు. పది సంవత్సరాలు వేచియున్న తరువాత (ఆదికాండము 16:3), ఆ కాలము వారిరువురికి ఒక నిత్యత్వంలాగా తోచియుండవచ్చు. గనుక వారు దాని విషయమై ఏదైనా ఒకటి చేయాలని తీర్మానించు కొన్నారు. సంగతులను తమ సొంత హస్తాల్లోనికి తీసికొనగోరారు. అబ్రాము యొక్క విశ్వాసములో యిక్కడ కొంత యిబ్బంది కలిగింది.

తాము బిడ్డను పొందడానికి హాగరును రెండవ భార్యగా తీసికోమని శారయి అబ్రాముకు సలహా యిచ్చింది (ఆదికాండము 16:1-4). అబ్రాము శారయి సలహాను అంగీకరించాడు. శారయికి ఏ బిడ్డయు కలుగనందున, దేవుడు వాగ్దానము చేసినదాన్ని హాగరు ద్వారా నెరవేర్చుకొనే మార్గముందని ఆలాగున తమకు వారసుని పొందవచ్చునని అబ్రాము తలంచియుంటాడు. తను జరిగించినదాని విషయంలో అబ్రాము తప్పు చేసాడు. దేవుని స్వీయ కాలంలో శారయి ద్వారా వాగ్దానపు సంతతి రావలసియుంది. అబ్రాము శారాయిలు ఓర్పుగా వేచియుండలేకపోయారు.

అబ్రాము చర్యలు తప్పుడువైన విశ్వాస లేమిని వ్యక్తపరచినవైన ఆనాటి ఆచారముల పూర్వ చరిత్ర దృష్టిలో గ్రహించవలసియుంటుంది. నవ పాఠకునికి వింతగా తోచిన బిడ్డలు లేనివారి స్థితికి ఆ కాలపు పరిస్థితులకు నాగరికతకు అబ్రాము శారయిల విధానము పరిష్కారమైనట్టు అంగీకరింపబడియుండవచ్చు. గొడ్రాలు తన దాసిని తన భర్తకిచ్చి వారి కలయికవలన పుట్టిన బిడ్డపై చట్టపరమైన హక్కులు కలిగియుండునట్లుగా హామురబ్బీ[6] మరియు నుజీ డాక్యుమెంటులు[7] సూచిస్తున్నాయ్. బిడ్డ పుట్టిన తరువాత, బానిస తన సరియైన స్థలములో నిలిచి బానిసగనే మిగిలిపోవాలి.

ఇష్మాయేలు అను కుమారుడు శారయి యొక్క దాసియైన హాగరుకు జన్మించాడు, అయితే వాగ్దానం చేయబడిన సంగతి యితని ద్వారా రాదన్న విషయాన్ని దేవుడు తేటపరచాడు (ఆదికాండము 16:7–16; 17:20, 21). ఇష్మాయేలు జననానంతరం శారయి దుఃఖ భరితయై తన యింటనుండి హాగరును దాని కుమారుని వెళ్లగొట్టుమని అబ్రామును కోరింది. శారయి యొక్క అసూయ అబ్రాముకు తీరని విచారము కలిగించింది. అయినా ఉనికిలోనికి వచ్చిన కష్టాన్ని హెచ్చు చేసుకోవటం అబ్రాముకు యిష్టం లేకపోయింది.

వారికి కుమారునిత్తునన్న తన వాగ్దానాన్ని దేవుడు నెరవేర్చనున్నట్టు అబ్రాము శారయిలకు తిరిగి అభయమిచ్చాడు. వారి పేర్లను మార్చుటవలన ఆయన వారికి ప్రోత్సాహాన్ని యిచ్చాడు. “అబ్రాము” “అబ్రాహాముగాను” (ఆదికాండము 17:5), “శారయి” “శారాగాను” మార్పు చేయబడ్డారు (ఆదికాండము 17:15). ఇందులో ప్రాముఖ్యంగా అబ్రాహాము “అనేక జనములకు తండ్రిగాను,” శారా ఈ జనములకు తల్లి అనేది సత్యమై ఉంటానికి దేవుని యెదుట “రాజకుమారి” అనబడుతుంది.

దీనికితోడు దేవుడు అబ్రాహాముతో చేసిన “నిబంధన గుర్తును” అబ్రాహాము శారాలకు ఒక కుమారుని అనుగ్రహించుటవలన ఆయన స్థాపిస్తాడు (ఆదికాండము 17:1–14). అబ్రాహాము యొక్క యింటివారిలో ప్రతి పురుషుడు సున్నతి చేయబడునట్లు ఆజ్ఞాపించబడింది:

> నాకును నీకును నీ తరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా – మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను. మీరు మీ గోప్యాంగ చర్మమున సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్యనున్న నిబంధనకు సూచనగా ఉండును. ఎనిమిది దినముల వయస్సుగలవాడు, అనగా నీ యింట పుట్టినవాడైనను, నీ సంతానము కాని అన్యునియొద్ద వెండితో కొనబడినవాడైనను మీ తరములలో ప్రతి మగవాడు మీలో సున్నతి పొందవలెను (ఆదికాండము 17:10–12).

కుమారుడు జన్మింపక ముందుగానే నిబంధనకు సంబంధించిన కొన్ని బాధ్యతలను దేవుడు అబ్రాహాముపై ఉంచాడు. నిబంధనకు గుర్తుగా తన యింటనున్న ప్రతి మగవానికి సున్నతి చేయాలి. ఆ సమయమునుండి యింట పుట్టిన ప్రతి మగవాడు ఎనిమిది దినముల ప్రాయంలో సున్నతి చేయబడాలి. ఈ భౌతికమైన సున్నతి ఆత్మసంబంధమైన ప్రాముఖ్యత కలిగియుంటుంది. అబ్రాహాము యొక్క వంశములో పుట్టిన ప్రతి బాలునిపై ఈ గురుతు తాను దేవునితో చేయబడిన నిబంధనలో భాగమైయుంటాడని అది సూచిస్తుంది.

ఈ గుర్తుకు ఈ సమయంలో దేవుడు ప్రారంభోత్సవం చేయడానికి ఒక కారణం ఇస్సాకు యొక్క జననమునకు అబ్రాహామును సిద్ధపరచుటయై ఉంటుంది. ఈ నిబంధనకు సంబంధించిన వాగ్దానములకు స్పృశించెడు నెరవేర్పైయుంటాడు. తనకు శారాకు జన్మింపబోయెడి కుమారునిపై ఈ నిబంధన గుర్తును పెట్టుటవలన ఆ నిబంధనలో కొనసాగించుటకు అబ్రాహాము సిద్ధపడి ఉండాలని ఆయన కోరాడు.

ఇష్మాయేలు జననమునకు ముందు దీర్ఘ కాలము వేచియున్నట్టు అబ్రాహాము తలంచాడు. వాగ్దానము చేయబడిన కుమారుడు రాక ముందు అతడు యింకనూ

పద్నాలుగు సంవత్సరాలు వేచియుండవలసి వచ్చింది (ఆదికాండము 17:1), ఇస్సాకు యొక్క రాకను గూర్చి ప్రత్యేకించి దేవుడు అతనితో మాట్లాడాడు (ఆదికాండము 17:15-19; 18:10-15). ఏదియెలాగున్నా, ఈ సమయానికి అబ్రాహామును (ఆదికాండము 17:17) మరియు శారాయును (18:12-15) బహు కాలము గడిచినవారై ఉన్నందున కుమారుని జన్మకు సంబంధించిన అవకాశాన్ని గూర్చి వారు తమ హృదయాల్లో నవ్వుకున్నారు. వారి విశ్వాసము సన్నగిల్లినట్టు కనిపిస్తుంది.

అబ్రాహాము నూరేండ్లవాడును శారా తొంబది యేండ్లదియునై ఉండగా ఇస్సాకు నిజంగానే జన్మించాడు. దేవుడు మొదటిగా అబ్రాహాముకు కుమారుని వాగ్దానము చేసిన నాటనుండి యిరవై ఐదు సంవత్సరములు గతించిపోయాయి.

అబ్రాహాముకు కుమారుని యివ్వక ముందు దేవుడెందులకు యిరవై ఐదు సంవత్సరాలు వేచియున్నాడు? దాదాపుగా రెండు కారణాలు చెప్పవచ్చు. మొదటిది, అబ్రాహాము విశ్వాసానికి ఈ ఆలస్యము ప్రధానమైన పరీక్షగా నిలుపబడియుంది. అంత కాలము తరువాత దేవుడు తన వాగ్దానాన్ని అబ్రాహాముకు నెరవేర్చినను అతడింకను నమ్మగలడా? అతని విశ్వాసము కొంతమేరకు సన్నగిల్లింది, ఇది మనం గమనించాం. అయితే నలుమూలల జరిగిన అభివృద్ధివలన, తీవ్రమైన క్షీణతచే అది బాధింపబడలేదు. రెండవది, తన ద్వారా రానున్న జనాంగము దేవునివలననే కలుగునని అబ్రాహాము గ్రహించునట్లు ఈ ఆలస్యము అతన్ని బలవంతపెట్టింది. అబ్రాహాము వాగ్దాన సంతతివారు నిజంగా ప్రకృతికి అతీతమైన మూలమునుండి వచ్చునని ఆయన ప్రదర్శించడానికి శారా పిల్లలను కను వయస్సు దాటిపోయేవరకు దేవుడు వేచియున్నాడు. ఇస్సాకు అబ్రాహాము శారాలకు జన్మించినా, అతి విశేషంగా దేవుని బిడ్డయై ఉన్నాడు. ఆదికాండము 21:1-4 యిలా అంటుంది,

> యెహోవా తాను చెప్పిన ప్రకారము శారాను దర్శించెను. యెహోవా తానిచ్చిన మాట చొప్పున శారానుగూర్చి చేసెను. ఎట్లనగా దేవుడు అబ్రాహాముతో చెప్పిన నిర్ణయ కాలములో శారా గర్భవతియై అతని ముసలితనమందు అతనికి కుమారుని కనెను. అప్పుడు అబ్రాహాము తనకు పుట్టినవాడును తనకు శారా కనినవాడునైన తన కుమారునికి ఇస్సాకు అను పేరు పెట్టెను. మరియు దేవుడు అబ్రాహాము కాజ్ఞాపించిన ప్రకారము అతడు ఎనిమిది దినములవాడైన ఇస్సాకు అను తన కుమారునికి సున్నతి చేసెను.

హెబ్రీయులకు 11:11, 12లో మనము యిలా చదువుతాం,

> విశ్వాసమునుబట్టి శారాయు వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచుకొనెను గనుక తాను వయస్సు గతించినదైనను గర్భము ధరించుటకు శక్తిపొందెను. అందుచేత మృతతుల్యుడైన ఆ యొకనినుండి, సంఖ్యకు ఆకాశనక్షత్రములవలెను, సముద్ర తీరమందలి లెక్కింప శక్యముకాని యిసుకవలెను సంతానము కలిగెను.

ఎట్టకేలకు, అబ్రాహాము శారాలకు ఒక కుమారుడు కలిగాడు. దైవికంగా నియమించబడిన ఇస్సాకు అను పేరు అతనికివ్వబడింది. దానికర్థం “నవ్వు.”

అబ్రాహాము యొక్క విశ్వాసము కొంత తగ్గిపోయిన అతడు నమ్మికయుంచుటలో కొనసాగించాడు. విషయాలను తన సొంత చేతుల్లోనికి తీసికొని ఆయన వాగ్దానాలను నెరవేర్చినట్లు దేవునికి అతడు సహాయం చేయ ప్రయత్నించాడు, కాని దేవుడు దాన్ని అనుమతించలేదు. తన వాగ్దానములయందు దేవునియందు నమ్మిక యుంచాలనే నిజ విశ్వాసాన్ని అబ్రాహాము జీవితము కనీసం ప్రదర్శిస్తుంది.

అప్పుడు విశ్వాసము యొక్క రెండవ భాగం దేవుని మాటయందు నమ్మికయుంచుట. విశ్వాసానికి సంబంధించి అధికార పూర్వకమైన ఏ నడకలోనైన దేవుని వాక్యమందలి నమ్మిక చేర్చబడుతుంది. బాప్తిస్మమను ఆజ్ఞను ఉదాహరణగా తీసికొందాం. "నీళ్లలో ముంచబడటం రక్షణతో ఏ సంబంధమున్నట్టును నేను చూడను" అని చెప్పడం నీవెప్పుడైనా విన్నావా? వాస్తవం ఏమంటే దాన్ని చూడమని దేవుడు మనలను అడుగలేదు – దాన్ని నమ్మమని ఆయన మనలను అడిగాడు! (మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:38; 22:16). తనకు బిడ్డను ఆయనేలాగిస్తాడో చూడమని దేవుడు అబ్రాహామును అడుగలేదు దాని నమ్మమని ఆయన అతనిని అడిగాడు!

దేవుని వాగ్దానముల మీద నిలిచియున్నవాడు బాప్తిస్మమను నీళ్లలో ఉన్నాడనేది బహు విదితమైన స్థలములలో ఒకటైయుంది. ముంచబడటం భౌతికంగా శుద్ధిచేయదు లేక దేహాన్ని స్వస్థపరచదు. అది కేవలం శరీరాన్ని పని లేకుండ నీటిలో ముంచడం. అందులో బాప్తిస్మాన్ని విలువగలదిగా చేసేది దానికి సంబంధించిన దేవుని వాగ్దానము మాత్రమే. క్రీస్తులోనికి బాప్తిస్మానికి స్పృశించగల ఏ విధమైన ప్రత్యుత్తరాన్ని మనం చూడం – వినగల శబ్దం పరలోకంనుంచి రాదు. నీటిలోనుండి బయటకు వచ్చేవాని చుట్టు దైవికమైన వెలుగు ప్రకాశించదు, బాప్తిస్మము పొందినవానికి మానవాతీతమైన ఫీలింగ్ ఏది ఉండదు. బాప్తిస్మము పొందినవాడు కేవలం దేవుని వాగ్దానమందు నమ్మికయుంచుతాడు. రక్షణకు బాప్తిస్మమనేది ఒక విశ్వాసపు క్రియయై ఉంది. నూతన క్రైస్తవుడు నీటినుండి బయటకు వచ్చినప్పుడు, పరమందున్న దేవుడు ఆయన మాట నిలుపుకొన్నాడని యేసు రక్తములో ఆ వ్యక్తి యొక్క పాపాలను కడిగి వేసాడని మనం నమ్ముతాం.

ఒకడు దేవునితో నడువ బూనుకొన్నప్పుడు, అతడు దేవునికి ఆయన వాక్యం ద్వారా బంధింపబడడానికి తీర్మానించుకోవాలి. అంతేగాని ప్రత్యేకమైన సూచనలు అసాధారణమైన అనుభవాలు (ఫీలింగ్స్) లేక మానవాతీతమైన నడిపింపుతో కాదు. ఈలాంటి నడకకు దేవుని వాక్యమందలి అనుదినపు నమ్మిక ద్వారా దేవునియందలి దైనిక నమ్మిక అవసరమై ఉన్నట్టు విదితమౌతుంది (తేటపడుతుంది).

## ఇచ్చుటను గూర్చిన పరీక్ష

ఇస్సాకు జన్మించిన కొంత కాలము తరువాత అబ్రాహాము తన మూడవ పరీక్షను ఎదుర్కొన్నాడు. తన కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పించమని దేవుడు అబ్రాహామును అడిగాడు. ఈ పరీక్ష అబ్రాహాము విశ్వాసానికి అత్యున్నతమైన పరీక్షయై ఉంది.

ఈలాటి ఆజ్ఞ యియ్యబడినప్పుడు ఇస్సాకు ఎంత వయస్సువాడో బైబిలు చెప్పలేదు. ఒకవేళ అతడు పది సంవత్సరాలు మించినవాడు కాకపోవచ్చు. అతడు తన తండ్రితో విధేయతగా వెళ్లాడు సరిగదా, ఏ విధమైన విరుద్ధ అభిప్రాయమేమి తెలుపకుండ బంధింపబడడానికి తన్ను తాను అప్పగించుకున్నాడు. "దహన బలికి గొఱ్ఱెపిల్ల ఏది?" అనే అతని ప్రశ్న తార్కికంగా యోచించడానికి చాలిన వయస్సు గలవాడైనట్టు సూచిస్తుంది (ఆదికాండము 22:7). ఆ పర్వతానికి రాక ముందు ఈ ప్రశ్నను ఆలోచించడానికి చాలినంత వయస్సు లేనివాడైనట్టు కూడ యిది సూచిస్తుంది. లేక ఈ పర్వతము నొద్దకు ప్రయాణము కాకముందు ఈ సమాచారాన్ని అబ్రాహాముతో మాత్రము పంచుకొనే వయస్సుగలవాడు కానట్టు సూచిస్తుంది.

ఇస్సాకును బలి యివ్వమని దేవుడు అబ్రాహామునకు ఆజ్ఞాపించినప్పుడు గాయములోనికి ఉప్పును రుద్దినట్టుగా ఈ ఆజ్ఞను ఆయన అతనిపై "రుద్దినట్టు" దాదాపుగా కనిపిస్తుంది. బాధను అత్యధికముగా చేసి చేయవలసిన బలిని నొక్కి చెప్పడంలో ఎన్నుకొన్న మాటలు ఈ ఆజ్ఞయందు కనిపిస్తాయ్:

> "అప్పుడాయన – నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరీయా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒక దానిమీద దహనబలిగా అతని నర్పించుమని" చెప్పెను (ఆదికాండము 22:2).

కేవలము "ఇస్సాకుని తీసికొని వెళ్లమని" దేవుడు చెప్పలేదు. అతని గూర్చి మూడు అతి ప్రియమైన మాటలను ఆయన సూచించాడు. "నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని, …" అని ఆయన అన్నాడు.

ఈ ఆజ్ఞలను గూర్చి అబ్రాహాము ఏమి తలంచాడో మనకు చెప్పబడలేదు. బిడ్డల బలియందు తన చుట్టునున్న విగ్రహముల నారాధించు దేశములవారు కూరుకొనిపోయి ఉన్నారు. "వారి దేవతలకు నా చుట్టునున్న అన్యదేవతలనారాధించువారు ఎంతగా ఉన్నారో అంతగా ఆయనకు భక్తిని చూపాలని" దేవుడు తన్ను కోరినట్టు అబ్రాహాము తలంచి ఉంటాడా? అతడేమనుకున్నాడో మనకు తెలియదు, కాని దేవుడు తనకేమాజ్ఞాపించాడో దాన్ని జరిగించడానికి అతడు వెంటనే పూనుకొన్నట్లు మనకు తెలుసు.

దేవుడు ఈలాటి ఆజ్ఞను ఎందుకు యిచ్చియుంటాడు? మోరీయా కొండమీద ఏమి సంభవించిందో చదవడం ద్వారా మానవ బలిని దేవుడు కోరదన్నట్లు మనకు తెలుసు. తనకు కలిగియున్న మహా ప్రశస్తమైనదియు అత్యంత ప్రియమైనదియునైన దానిని ఆయనకు యిచ్చుటవలన ఆయనయందలి అబ్రాహాము సంపూర్ణమైన విశ్వాసాన్ని ప్రదర్శించాడు. శారాను కాదు, దేవుడు ఇస్సాకుకొరకు అడిగాడు. ఎందుకంటె ఆయన అబ్రాహాముతో చేసిన వాగ్దానములన్నియు ఇస్సాకునందు బంధింపబడ్డాయి. పైగా దేవుడు కేవలము అబ్రాహాము కుమారునే అడగలేదు అబ్రాహాము హృదయాన్ని భవిష్యత్తును ఆయన అడుగుచున్నాడు – అతని సమస్తాన్ని యివ్వమని ఆయన అబ్రాహామును కోరాడు.

అబ్రాహాము ఏమి చేసాడు? అతడు ఆజ్ఞనుపొందిన తరువాత, వెంటనే కట్టెలను నిప్పును సమకూర్చి ప్రయాణమునకు అవసరమైన యిద్దరు సేవకులను పిలిచి మోరీయా

కొండకు మూడు దినాల ప్రయాణాన్ని ఆరంభించాడు. బలి చేయవలసింది అక్కడ. ఆ కొండను వారు చేరుకొన్నప్పుడు, "మీరు గాడిదతో ఇక్కడనే ఉండుడి; నేనును ఈ చిన్నవాడును అక్కడికి వెళ్లి (దేవునికి) మ్రొక్కి మరల మీయొద్దకు వచ్చెదమని చెప్పి" సేవకులను అక్కడ ఉంచాడు (ఆదికాండము 22:5). బలిపీఠము మీద తన ఏకైక కుమారుని అర్పించడానికి అతడిష్టపడ్డాడు. అబ్రాహాము దేవునియందు అంతగా నమ్మికయుంచాడు. దేవుడు అతని ద్వారా తన వాగ్దానాలన్నిటిని నెరవేర్చుటకు ఇస్సాకును మృతులలోనుండి ఆయన లేపునని అతడు దేవునియందు సంపూర్ణంగా నిరీక్షణ కలిగియున్నాడు. ఈ సంగతులను వర్ణించుటలో అబ్రాహాము విశ్వాసము యొక్క లోతును హెబ్రీయులకు రచయిత సూచించాడు:

> అబ్రాహాము శోధింపబడి విశ్వాసమునుబట్టి ఇస్సాకును బలిగా అర్పించెను. ఎవడు ఆ వాగ్దానములు సంతోషముతో అంగీకరించెనో "– ఇస్సాకువలననైనది నీ సంతానమనబడును" అని యెవనితో చెప్పబడెనో, ఆ అబ్రాహాము, మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినవాడై, తన యేకకుమారుని అర్పించి, ఉపమాన రూపముగా అతనిని మృతులలోనుండి మరల పొందెను (హెబ్రీయులకు 11:17–19).

అబ్రాహాము ఇస్సాకు అనువారు పర్వత శిఖరము చేరుకున్నప్పుడు ఉపయోగింపబడే బలిపీఠాన్ని అబ్రాహాము మౌనముగా కట్టియుండవచ్చు. రాతిమీద రాతిని పేర్చి దానిని బలముగాను దృఢముగాను చేసాడు. ఇస్సాకును బలి అర్పించుటలో అబ్రాహాము ఎలా ముందుకు సాగాడో వాస్తవంగా మనకు తెలియదు. ఒకవేళ అతడు ఇస్సాకుతో కూర్చుండి అతని కౌగలించుకొని యిలా చెప్పియుంటాడా, "ఇస్సాకూ, దేవుడాజ్ఞాపించిన ఒకదానిని నేను యిప్పుడు చేయబోతున్నాను. అది నాకు అర్థం కాలా. అయితే సమస్తము సక్రమంగానే జరుగుతుంది. దేవునిని నమ్ముకోవచ్చు. ఈ జీవితమంతటిలో దేవునియందు నమ్మిక ఉంచుమని నేను నీకు నేర్పించాను. ఇప్పుడు మనము ఆయనను సంపూర్ణంగా నమ్మాలి. మనమాయనయందు పూర్ణంగా నమ్మిక ఉంచినట్లయితే ఆయన మన యిరువురిని కాపాడుతాడు. నేను నిన్ను కట్టి బలిపీఠం మీద పెట్టబోతున్న, అయితే నీవు భయపడవద్దు, ఎందుకంటే దేవుడు నీ విషయం చూచుకొంటాడు."

ఈ సంభాషణానంతరం, అబ్రాహాము ఇస్సాకును బంధించి నెమ్మదిగా బలిపీఠం మీద ఉంచాడు. ఇస్సాకుకు బాధ కలుగకుండునట్లు ఈ పనిని తొందరలో ముగించాలని అతడు కోరుకున్నాడేమో. అతడు కత్తిని దూసాడు. అది సూర్య వెలుగులో మెరిసింది. దాన్ని క్రిందికి దించడానికి సిద్ధపడ్డాడు. అతను కత్తి ఎత్తి దించబోయే క్షణంలో ఒక స్వరము పరలోకమునుండి "అబ్రాహామా, అబ్రాహామా అని అతని పిలిచెను ... ఆ చిన్నవాని మీద చెయ్యి వేయకుము; అతని నేమియు చేయకుము; నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుతీయలేదుగనుక నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడుచున్నది" అనెను (ఆదికాండము 22:11, 12). ఇచ్చుట అను పరీక్షలో అబ్రాహాము నమ్మకంగాను, దైవ భక్తితోను ఉత్తీర్ణుడయ్యాడు. తనకు అతి ప్రియమైన భూసొత్తును తన సమస్తాన్ని దేవునికి యివ్వటానికి బలిపీఠం మీద అతన్ని పెట్టాడు.

అబ్రాహాము చేసిన దాని ప్రాముఖ్యతను ఏ పాఠకుడైన వెంటనే గుర్తిస్తాడు. మొదటిగా తన ఆత్మ యొక్క ప్రేమను తన హృదయాన్నే దేవునికి బలిగా అబ్రాహాము యిస్తున్నాడు. రెండవదిగా, అతని ద్వారా దేవుడు చేసిన వాగ్దానములు నెరవేర్చబడడానికి ఈ బలి అర్పణ తరువాత దేవుడు ఇస్సాకును తనకు తిరిగి యిస్తాడని అతడు నమ్మిక ఉంచుతున్నాడు.

ఈ సంఘటనలో దేవుడు అబ్రాహాముకు ఏమి చేసాడో దేవునివైపు మార్చబడిన ఒక మనుష్యుని గూర్చిన కట్టుకథచే ఉదహరింపబడుతుంది. అతడు మార్పు పొందిన కొద్ది కాలం తరువాత, "నీకేముంది?" అని దేవుడు అడిగాడు, "నాకు ఒక యిల్లు ఉంది" అని అతడు అన్నాడు. "అది నాకు కావాలి" అని దేవుడు అడిగాడు. "నీకు యింకా ఏముంది?" అని దేవుడు అడిగాడు. "నాకు ఒక కారు, బ్యాంకులో కొంత డబ్బు ఉందని" అతడు జవాబిచ్చాడు. "నాకు ఆ కారు, బ్యాంకులో ఉన్న డబ్బు కూడ" కావాలి అని దేవుడు అడిగాడు. "నీకు ఇంకా ఏమి ఉంది?" అని దేవుడు మరలా అడిగాడు. "ఇప్పుడు నాకున్నదంతా నా భార్య యిద్దరు పిల్లలు" అని అతడన్నాడు. "నీ భార్య, నీ పిల్లలు కావాలి" అని దేవుడన్నాడు "ఇంకా నీకేముంది?" అని దేవుడు అడిగాడు. "నేను తప్ప యింకా నాకేమీ లేదు" అని అతడన్నాడు. "నీవు కూడ నాకు కావాలి" అని దేవుడన్నాడు. "సరి ప్రభువా, నాకు కలిగిన ప్రతిదీ, ప్రతి ఒక్కరినీ, నన్ను తీసికో. యింకా ఏమి చేయమంటావ్?" అని అతడడుగగా "ఇంకో రూపంలో వాడటం యుక్తమని తలంచేవరకు నా మహిమకొరకు వాటిని ఉపయోగించటానికి తిరిగి వాటిని నీకిస్తున్నాను" అని దేవుడన్నాడు. దేవుడు అబ్రాహాముతో చేసింది యిదే.

ఇక్కడ మరొక సత్యం కనిపిస్తుంది: తన కుమారుని అబ్రాహాము దేవునికిచ్చినప్పుడు, *శాశ్వతంగా* అతనిని అబ్రాహాముకు దేవుడు తిరిగి యిచ్చాడు. తరువాత, క్రొత్త నిబంధనలో దేవుడు, "అబ్రాహాము ఇస్సాకు యాకోబుల దేవుడనని" యేసు పలికారు. ఉండినవాడు కాదు, దేవుడు ఉన్నవాడు అని యేసు చెప్పారు. యేసు ఈ మాటలు పలికే సమయంలో వారు ముగ్గురు నిత్యత్వంలో దేవునితో ఉన్నారు (మత్తయి 22:32).

గుర్తుంచుకో మనము దేవునికిచ్చినది మాత్రమే దాచిపెట్టుకోగలం. జీవమునకు యిండ్లు, పొలాలు, డబ్బు – భర్తలు, భార్యలు లేక పిల్లలు ఎంత ప్రశస్తమైనవారైనా ఆధారము కాజాలరు. నిజమైన జీవనము దేవునితో విశ్వాసపు నడకయందు కనిపిస్తుంది. ఆలాటి నడక తక్కిన బాంధవ్యాలన్నిటికంటె ప్రధానమైనదిగా నిలిచి దేవుని మహిమ పర్చుతుంది.

దేవునికిచ్చుటలో విశ్వాసము యొక్క మూడవ భాగం యిక్కడుంది. దేవుని ప్రేమ యిచ్చే ప్రేమ, ఆయన స్వార్థరహితుడైన దేవుడు, ప్రేమయైయున్న దేవుడు. మనలను దీవించాలని, మనతో పంచుకోవాలని, మనకివ్వాలని ఎల్లవేళల వెదకు దేవుడైయున్నాడు. ప్రేమయైయున్న దేవునితో నడచుటలో మన భాగం కూడ యిచ్చునదై త్యాగపూరితమైన కానుకయైయుండాలి. ఔదార్యము లేకయు సేవింపకయు యివ్వకయు ఎవడును నిజంగా దేవునితో నడువలేడు.

యు యస్‌లో గొప్ప కరవు కాలంలో ఒక ధనవంతుడు అపొస్తలుల కార్యములు 2:38 కోట్ చేయటానికి యిష్టపడేవాడు. బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యతను యితరులకు చూపటానికి దానిని అతడు తరచుగా ప్రస్తావించేవాడు. ఏదియేలాగున్నా, ఆదివారపు ఉదయాల్లో కానుకల పాత్ర దగ్గరకొచ్చినప్పుడు అతడు కేవలం ఒక కాసు మాత్రమే వేసేవాడు. ఆ దినాల్లో సంఘము పెనుగులాడుతుంది, సహాయం చేయడానికి అతనికి వసతి ఉంది: అయితే విడువక కేవలము పది సెంట్లు మాత్రమే అతడిస్తూ ఉండేవాడు. అపొస్తలుల కార్యములు 2:38 అతడు కోట్ చేయగలడు కాని దానిని అతడు గ్రహించలేదు. అది ఉపదేశించేలాటి విశ్వాసాన్ని అతడు కలిగియుండలేదు. నిజంగా మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందినవాడెవడైన విశ్వాసపు నడక ప్రారంభిస్తాడని ఈ వచనం అంటుంది. ఈ నడకలో స్వార్థ రహితమైన యిచ్చుటయు, జీవించుటయు చేర్చబడియుంది.

## ముగింపు

అబ్రాహాము ఉత్తీర్ణుడైన మూడు పరీక్షలు నిజమైన విశ్వాసమంటే ఏమో ఒక వ్యక్తి యొక్క హృదయంలో అది ఎలా పని చేస్తుందో చూచేలా మనకు సహాయం చేస్తుంది. *విశ్వాసమనేది దేవుని మాటలనంగీకరించి ఆ మాటలపై నమ్మికతోను ప్రేమతోను పని చేయుటయై ఉంది.* ఇలాటి విశ్వాసము మూడు భాగాలుగా విడదీయబడుతుంది: దేన్ని విడిచిపెట్టుమని దేవుడు కోరాడో దాన్ని విడిచిపెట్టడం, దేవుని ఆజ్ఞలయందును వాగ్దానములయందును నమ్మికయుంచుట, దేవుని ఆదేశం మేరకు ఆయన పనికిని, ఆయనకును మన జీవితాలను, సొత్తులను సమర్పించుటయునై ఉంది.

ఏదోరకమైన చిన్న వంతెన మీదుగా దాటగోరి అది నీ బరువును మోయలేదనే సందేహంతో వెనుకాడావా? దాని పూనికను తనిఖీ చేయడానికి ఒకవేళ మెల్ల మెల్లగా తనిఖీ చేసియుండవచ్చు. కడపటిగా, నెమ్మదిగా నీవు దాన్ని దాటి మరొకవైపు వెళ్లి ఉండవచ్చు. నీ బరువును అది మోయగలదు అనే నమ్మిక నీకు కలిగినప్పుడు ఎక్కువ నిశ్చయతతో దానిపై మాటిమాటికి ఇటు అటు తిరిగి ఉండవచ్చు (దాటియుండవచ్చు). విశ్వాసంవలన జీవించుట అంటే నిజమైన అర్థం అదే. దేవుని వాక్యం యొక్క సాక్ష్యాన్ని నీవు అంగీకరిస్తావ్. దేవునినుండి వచ్చిన సత్యం మీద నీ భారమంతటిని మోపుతావ్. ఆ సత్యం మీద నీవు నిలుస్తావ్, ఆ సత్యం మీద నీవు జీవిస్తావ్. ఆ సత్యంపైన ఆధారపడి నీవు నిత్యత్వంలోనికి వెళ్లుతావ్. ఆయన వాక్య సత్యము దేవునియొద్దకు నీ వంతెన అయి ఉంది. విశ్వాసపు నడక (ఫీలింగ్స్‌మీద) ఊహలమీద లేక ఊహించబడిన సూచనల మీద ఆధారపడియుండదు. దేవుని వాక్యం అనే వంతెనకు మధ్యలోగుండా నేరుగా నడచిపోవటమైయుంది.

"ఆలాటి నడకకు బహుమానాలేమైనా ఉన్నాయా?" అని నీవు అడుగవచ్చు. అవును నమ్మకమైన వ్యక్తి రెండు ప్రాముఖ్యమైన బహుమానాలు పొందుతాడు. తాను దేవునినుండి దీవెనలు మాత్రమే కాకుండ దేవుణ్ణి కూడ పొందుతాడు. దేవుడు మన బహుమానమును మన విమోచకుడునై ఉంటాడు. దేవునినుండి వచ్చే మహా గొప్ప బహుమానం దేవుడే. ఆదికాండము 15:1లో దేవుడు అబ్రాహాముతో యిలా అన్నాడు, "అబ్రామా, భయపడకుము; నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికమగును." అబ్రాహాము దేవునితో నడువగా అతడు దేవుని దీవెనలు మాత్రమే కాకుండ దీవించు దేవుని సహితము

పొందాడు. ఆలాటి ఆహ్వానమే మనలో ప్రతి ఒక్కరికి యివ్వబడుతుంది. "వచ్చి నాతో నడువుము, నా ప్రసన్నతను నా యీవులను నీకిస్తాను" అని దేవుడంటున్నాడు. విశ్వాసపు నడకను నీవు ఆరంభిస్తావా?

**నేర్చుకోవలసిన పాఠము:**
**విశ్వాసమనునది దేవుని మాటనంగీకరించి**
**దానిపై పని చేయుటయై ఉంది.**

సూచనలు

[1]హారానునుండి అబ్రాహాము దైవికంగా పిలువబడినట్లు ప్రత్యేకించి పాత నిబంధన ప్రస్తావిస్తుంది (ఆదికాండము 12:1); క్రొత్త నిబంధనలో స్తెఫను ప్రసంగమందు (అపొస్తలుల కార్యములు 7:2, 3) ఊరునుండి అబ్రాహాము దైవికంగా పిలువబడినట్లు సూచిస్తుంది. అబ్రాహామును మొదటిగా దేవుడు ఏ స్థలమునుండి పిలిచాడు? ఊరునుండా లేక హారానునుండా? అబ్రాహాము తన మొదటి పిలుపు ఊరునుండి పొందినట్టు పాత నిబంధనలో ఆదికాండము 15:7 మరియు నెహెమ్యా 9:7లలో గుప్తమైయుండి క్రొత్త నిబంధనయందు అపొస్తలుల కార్యములు 7:2, 3లో బహిరంగంగా చెప్పబడింది. ఈ విధంగా అతడు రెండు పిలుపులను పొందాడు, మొదటిది ఊరునుండి, ఆ తరువాత మరొకటి హారానునుండి. [2]John J. Davis, *Paradise to Prison: Studies in Genesis* (Grand Rapids, Mich.: Baker Book House, 1975), 160. [3]Gene A. Getz, *Abraham* (Ventura, Calif.: Regal Books, 1976), 11. [4]అంటే, యూఫ్రటీస్. 3, 14, మరియు 15 వచనాలను కూడ చూడు. [5]వేర్వేరు సందర్భాలలో అబ్రాహాము దేవునినుండి ఐదు వాగ్దానాలను పొందాడు. ఇవన్నీ కలిసి దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనగా రూపొందాయ్. మొదటి సందర్భం, అబ్రాహాము వాగ్దాన భూమికి చేరక ముందుది (ఆదికాండము 12:1–3); రెండవది లోతు అబ్రాహామునుండి వేరైన తరువాతది (ఆదికాండము 13:14–17); మూడవది నలుగురు రాజుల చేతినుండి లోతును అబ్రాహాము విడిపించిన తరువాతది (ఆదికాండము 15:1–21); నాలుగవది సొదొమ నాశనమునకు ముందు అబ్రాహాము తొంబది తొమ్మిది ఏండ్లవాడైనప్పటిది (ఆదికాండము 17:1–22); ఐదవది పది సంవత్సరాల తరువాత ఇస్సాకును బలిగా యిమ్మని దేవుడతనికి ఆజ్ఞాపించిన తరువాత వెంబడించినది (ఆదికాండము 22:15–18). ఈ ఐదుసార్లు దేవుడేమి చెప్పాడో పరిశీలించి చూస్తే, మూడు ప్రధానమైన వాగ్దాన స్థలాలు కనిపిస్తాయ్. మొదటిది, అబ్రాహాము యొక్క సంతతి జనాంగపు స్థాయికి ఎదిగి వారాయనకు ప్రత్యేకమైన ప్రజలైయుంటారు (ఆదికాండము 12; 13:16; 15:2–5; 17:4–6; 22:17). రెండవది, దేవుడు అబ్రాహామును తోడుకొని వచ్చిన దేశము ఆ జనాంగానికి స్వదేశమౌతుంది (ఆదికాండము 13:14–17; 15:18; 17:8). మూడవది, అతని సంతతి సమస్త జనములను ఆశీర్వదించు మేరకు లోకమునకు దీవెనకరమై ఉంటాది (ఆదికాండము 12:2, 3; 18:18; 22:18). యూదా గోత్రం ద్వారా మెస్సీయ ఈ లోకానికి వచ్చుటవలన చివరి వాగ్దానం నెరవేర్చబడింది (గలతీయులకు 3:16). [6]బబులోను రాజైన హమ్మూరబీ (క్రీ.పూ. 1728–1686) తన ప్రజలకొరకు వ్రాసిన చట్టాలు నేటివరకు సజీవంగా ఉన్నాయ్. అంతకు ముందున్న సుమేరియుల శాసనపు మెటీరియల్ అంటే ఎష్నున్న మరియు లిపిట్–ఇష్టర్ వంటి కోట్స్‌లోనుండి తీయబడ్డాయి. సాధారణమైన ప్రజల గుర్తింపుకు వీటి విషయాలు తెచ్చుటకు హమ్మురబీ కోడ్ యొక్క పలు కాపీలు బహిరంగ స్థలాల్లో పెట్టబడ్డాయ్. క్రీ.పూ. రెండవ వెయ్యేండ్ల ఆరంభమందు ఉన్న సామాజిక పరిస్థితులు, అంతక ముందటిది కాకపోయినా, ఈ కోడ్‌వలన తేటగా సూచింపబడతాయ్. [7]నూజి అనే నగరు తవ్వకాలలో టైగ్రిస్‌కు తూర్పువైపున ఆశ్చర్యము కలిగించే మట్టి డాక్యుమెంటుల కలెక్షన్ ప్రాచీన బైబిలు భూముల ఆచారాలను సూచిస్తున్నట్లు పురావస్తు శాస్త్రవేత్తలు ఏర్పాటు చేశారు. ఈ డాక్యూమెంట్సులో అనేకములు క్రీ.పూ. పదునైదవ శతాబ్దానికి ఆరోపించబడ్డాయ్. ఈ ఆచారాలు, చట్టాలు ఆ పలకలమీద లభించినవి పితరుల సమాజపువాటితో సమాంతరంగా కనుపిస్తాయి.

# నోవహు

# మానవ జాతిని రక్షించిన మనిషి

*మూల వాక్యము: ఆదికాండము 6:5–9:17*

కొందరి పేర్లు శాశ్వతంగా గొప్ప సంభవాలతో సంబంధం కలిగి ఉంటాయి. నిర్గమకాండమును గూర్చి మనం తలంచినప్పుడు, మోషేను గూర్చి తలంచుతాం. మొదటి సువార్త ప్రసంగాన్ని గూర్చి మనం తలంచినప్పుడు, పేతురును తలంచుతాం. జలప్రళయమును గూర్చి మనం ఆలోచించినప్పుడు, ఎవరు మనస్సుకొస్తారు? నోవహు – దేవుని కరుణా హస్తము ద్వారా మానవ జాతి నిర్మూలము కాకుండ రక్షించినవాడు.

క్రైస్తవ యుగమంతటిలో బైబిలు పాఠకులు నోవహు కథకును అది ఉపదేశించే పాఠాలకును అబ్బురపోయారు – తక్కినవారందరు నశించినా, దేవునికి నమ్మకంగా లోబడినవారు రక్షించబడతారు. పునరుత్థానము యొక్క నిరీక్షణతో రోమాలోని విశ్వాసులు మొదటి హింసయందు తమ మృతులను పాతిపెట్టిన సమాధుల గోడలమీద క్రైస్తవ విశ్వాసము నిరీక్షణ ప్రతిబింబింపబడింది. అక్కడ చిత్రింపబడిన దృశ్యాల్లో మరలా మరలా రెండు తిరిగి చెప్పబడ్డాయ్: సముద్రపు తిమింగలమునుండి తప్పింపబడిన విధానము, జలప్రళయములో బ్రతికి మిగిలిన నోవహు అతని కుటుంబం. నోవహు కథలో మనకు కూడ ప్రోత్సాహమును, ఉపదేశమును లభిస్తాయ్. "మానవ జాతిని రక్షించిన మనిషి"[1] యొక్క గుణ లక్షణాలను పరీక్షించి తాను చేసినదానిని చేయుటకు అతని బలపరచిందేదో చూద్దాం.

## అతడు నీతిమంతుడు

లోకము దుష్టత్వంలో మునిగిపోతున్నప్పుడు నోవహు ప్రత్యక్షమయ్యాడు:

> నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి … భూలోకము దేవుని సన్నిధిని చేడిపోయియుండెను; భూలోకము బలాత్కారముతో నిండియుండెను. దేవుడు భూలోకమును చూచినప్పుడు అది చెడిపోయియుండెను; భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపివేసుకొనియుండిరి (ఆదికాండము 6:5–12).

ఒక పరిస్థితి యొక్క మూలంతో బైబిలు డీల్ చేస్తుంది (వ్యవహరిస్తుంది). ఆ తరపు దుష్టత్వాన్ని వర్ణించడంలో, అతిక్రమముల ప్రత్యేకమైన కార్యాలను అది ప్రస్తావించలేదు,

కాని ప్రతి మనిషి యొక్క హృదయము విషపూరితమైనదై చెడిపోయినదైయున్నట్టు అది సూచిస్తుంది. అతడు దేవునితో నడచిన కాలంనుండి మనుష్యుడు ఎంత దూరం క్రుంగిపోయాడో! ఆ సమయానికి ఒక్క మంచితలంపు కూడ వానికి లేకుండపోయింది. వారి హృదయము యొక్క తలంపులోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదై పోయింది (5 వ.). వారు చెడిపోయిన స్థితికి ఒక్క ప్రత్యక్షత "బలత్కారమైయుంది." అది ఎల్లప్పుడు నైతిక చెడుగును ఆత్మసంబంధమైన క్షీణతను సూచిస్తుంది.

నేడు దేవుడు మనవైపు చూస్తుండగా, మన విషయంలో కూడ దుఃఖపడతామేమోనని నేను ఆశ్చర్యపోతాను. బలత్కారము హృదయపు స్థితికి యే సూచనయైన అయివుంటే, నేడు అనేకులు నిశ్చయంగా అపకీర్తి అనే (హాలు యొక్క) చావడి యొక్క గూటిలో ఉంటానికి పాత్రమైయుంటారు. బలత్కారపు నేరాలు నేడు మనలను కదిలిస్తున్నాయే – వాటిని ఒకే మూలానికి జాడ కట్టవచ్చు – విశ్వాసపు లేమి, దేవుని గూర్చియు ఆయన వాక్యమును గూర్చియు మరచిన స్థితి. క్రొత్త నిబంధన క్రైస్తవ్యపు జీవాన్ని విస్తరించేలా మనం చేయకుంటే భవిష్యత్తీర్పునకును, కోపాగ్నికిని మాత్రమే మన లోకం కనిపెట్టవలసి ఉంటుంది.

నోవహు దినాల్లో దుష్టత్వపు దృశ్యాన్ని దేవుడు చూస్తూ ఉండగా రికార్డు యిలా అంటుంది, "తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపమునొంది తన హృదయములో నొచ్చుకొనెను" (ఆదికాండము 6:6). తత్ఫలితంగా లోకము యొక్క నాశనముకొరకు దేవుని ఆజ్ఞ జారీచేయబడింది. "అప్పుడు యెహోవా – 'నేను సృజించిన నరులును నరులతో కూడ జంతువులును పురుగులును ఆకాశ పక్ష్యాదులును భూమిమీద నుండకుండ తుడిచివేయుదును; ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతాపము నొందియున్నాననెను' " (ఆదికాండము 6:7).

ఈ నాశనము యొక్క ప్రకటన తలవని తలంపుగానో, వేగముగానో వచ్చినది కాదు. ఆయన కనికరములు పరిశుద్ధాత్మ యొక్క విన్నపాలు అన్ని విఫలమైన తరువాతనే దేవుని తీర్పు ఎల్లప్పుడు వస్తుంది. "నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు" అని యెహోవా ప్రకటించాడు (ఆదికాండము 6:3). దేవుని యొక్క దీర్ఘశాంతము నరుని ఓర్చుకొంటూ అతనితో వాదించినట్టు యిందు చెప్పబడింది. అదే సమయంలో ఆయన దీర్ఘశాంతానికి హద్దువున్నట్టు కూడ అది సూచిస్తుంది. మానవ పాపముతోను దిగజారిన స్థితితోను దేవుడు ఓర్పు పట్టియున్నాడు, మారుమనస్సుకొరకు ఆయన వేచియున్నాడు. కాని మారుమనస్సు రాలేదే! అందువలన, దేవుని వాదము ఆయన హెచ్చరిక ఆయన నీతి తీర్పునకు తావిచ్చింది. మారుమనస్సు పొందుటకు దేవుడు మనకు అత్యధికమైన అవకాశాలను యింకనూ ప్రసాదిస్తున్నాడు, అయితే మాటిమాటికి ఆ అవకాశాలను మనము నిరాకరించినట్టయితే, చిట్ట చివరికి దేవుని కరుణా ద్వారము గట్టిగా బంధింపబడినట్టు మనం కనుగొంటాం!

సార్వత్రికమైన దుష్టత్వము నడుమ, ఒక మనుష్యుడు దైవభక్తిగల జీవితాన్ని జీవింప ప్రయత్నిస్తున్నాడు! సమస్త జీవులను లయపరచాలని దేవుడు తీర్మానించుకొన్నట్టు మనము నేర్చుకొన్న తరువాత, "నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను" అని మనం చదువుతాం (ఆదికాండము 6:8). "నోవహు దేవుని కృప పొందకుంటే

ఏమి జరిగేది? నీతిగలవాడు ఒక్కడును లేకుంటే ఎలాగుండేది?" అని నీవు ఆశ్చర్య పడవచ్చు దేవుడు తప్పక, సమస్త జీవులను భూలోకంనుండి తుడిచివేసియుండేవాడే. నేడు మానవ జాతిగా మన మెరిగేది ఉనికిలో లేకుండేదే!

నోవహు దేవుని దయను ఎందుకు పొందాడు? "... నోవహు నీతిపరుడును, తన తరములో నిందారహితుడునైయుండెను. నోవహు దేవునితో కూడ నడచినవాడు" అని 9వ వచనము అంటుంది. ఓ, ఒక్క నీతిమంతుని జీవితపు శక్తి! నోవహు దేవునితో నడిచినందున అతడును, అతని కుటుంబమును రక్షించబడింది. వారి ద్వారా మానవ జాతి యావత్తు నేడు నిలిచియుంది. అందువలన నోవహు "మానవ జాతిని రక్షించిన మనిషిగా" భావించబడ్డాడు.

నోవహు దేవుని మనిషి, భ్రష్ట కాలములో అతడు వీరుడైయుండిన వ్యక్తి. బలిపీఠము వెంట బలిపీఠం కూలిపోయింది. కాని నోవహులోనున్న అగ్ని మంటలు జలప్రళయంచే ఆర్పబడేవరకు ఆరిపోలేదు. ఒంటరిగా నిలవడం సాహస కార్యం. కొద్దిమంది తెగించి వెళ్లగలిగిన చోటికి నోవహు తెగించి నడిపించాడు.

సరియైన జీవితాన్ని జీవించడానికి ధైర్యం కావాలి. ఒకవేళ వీటికంటే ఎక్కువైన కష్ట కాలములు క్రైస్తవులకు లేవేమో. ఒక ప్రమాణం తరువాత మరియొక ప్రమాణం కూలద్రోయబడుతుంది. సూత్రాలు లయపరచబడ్డాయి, అనేకులకు ఏది తప్పు కాదు. "అది లాభదాయకమైనదా?" అనే ఆలోచన మాత్రమే నిర్ణయాలు చేసికోవటంలో పని చేస్తున్నట్టుంది. "బయటకు వెళ్లి డబ్బు సంపాదించు, నీకు చేతనైతే యథార్థంగా సంపాదించుకో, కాని *డబ్బు సంపాదించుకో*" అని తండ్రి తన కుమారునికి చెప్తున్నాడు. ప్రాథమిక నీతి సూత్రాలనుండి బలమైన భౌతిక వాదమనే అల మనుష్యులను కొట్టుకుపోతుంది. అది నీతియు సత్యమును గనుక నీతికొరకు నిలిచేవారు మహా గంభీరమైన ధైర్యమును, ఒప్పుదలయు కలిగినవారైయుండాలి. ఎందుకంటే బహు తరచుగా వారు ఒంటరిగానే నిలువ వలసియుంటుంది! తన కాలములోని దుష్టత్వానికి వ్యతిరేకంగా భక్తిగల జీవితము, భక్తిగల కుటుంబము యొక్క ఆక్షేపణతో కేసు నమోదు చేసాడు. వ్యాజ్యెము నమోదు చేసాడు!

## అతడు విధేయుడు

రానున్న జలప్రళయమునుండి అతడును, రక్షింపబడుటకు యిష్టపడినవారును రక్షింపబడుటకై ఒక ఓడను సిద్ధపరచుమని దేవుడు నోవహుకు ఆజ్ఞాపించాడు. ఆయన యిలా అన్నారు,

> ... సమస్త శరీరుల మూలముగా భూమి బలాత్కారముతో నిండియున్నది గనుక నా సన్నిధిని వారి అంతము వచ్చియున్నది; ఇదిగో వారిని భూమితో కూడ నాశనము చేయుదును. చితిసారకపు మ్రానుతో నీకొరకు ఓడను చేసికొనుము. అరలు పెట్టి ఆ ఓడను చేసి లోపటను వెలుపటను దానికి కీలు పూయవలెను (ఆదికాండము 6:13, 14).

ఆలస్యము చేయకుండ చూపిన నోవహు విధేయత, బైబిలులో దాఖలు చేయబడిన గొప్ప విశ్వాసపు ఉదాహరణలలో ఒకటి మనకున్నది. తరాలు గడిచిన, అది మరవబడలేదు, లోకము యొక్క మహా గొప్ప కీర్తి హాలును (చావడి) నిర్మాణము చేసిన దైవప్రేరేపితమైన రచయిత – హెబ్రీయులకు 11లో విశ్వాస వీరులలో – నోవహును చేర్చాడు:

> విశ్వాసమునుబట్టి నోవహు అదివరకు చూడని సంగతులనుగూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై, తన యింటివారి రక్షణకొరకు ఒక ఓడను సిద్ధము చేసెను; అందువలన అతడు లోకముమీద నేరస్థాపనచేసి విశ్వాసమునుబట్టి కలుగు నీతికి వారసుడాయెను (7 వ.).

నోవహు యొక్క తక్షణ విధేయతకు యివ్వబడిన సాక్ష్యంలో, అనేక అద్భుతమైన పాఠాలను మనం కనుగొంటాం. మొదటిగా, "విశ్వాసమునుబట్టి" దేవుడు ఏమి చేయ నాజ్ఞాపించాడో నోవహు దానిని చేసినట్లు మనం చూస్తాం. దేవుడు వర్ణించిన జలప్రళయమువంటి దాన్ని అతడెన్నడు చూడలేదు. అంతేగాక చేయుటకు దేవుడతనికి నియమించిన పని దాదాపుగా మానవాతీతమైనది. ఏదియెలాగున్నా, దేవుడు చెప్పినదాన్ని నోవహు నమ్మాడు. లోకానికి నేడు బహుగా అవసరమైనవాటిలో ఒకటి నోవహు విశ్వాసమువంటి విశ్వాసము. మనము వెలి చూపుతో గాక విశ్వాసముతో జీవించాలి. నేను దేవుని, క్రీస్తును, పరిశుద్ధాత్మను, పరలోకాన్ని లేక నరకాన్ని ఎన్నడు చూడకపోయినా, విశ్వాసాన్నిబట్టి వాటి ఉనికిని నేను నమ్ముతున్నాను. లయపరచే దాని పరివారముతో క్రీస్తు రెండవ రాకడను మనలో ఎవరును యింకా చూడలేదు; నోవహువలె మనము రక్షించబడాలంటే "విశ్వాసమువలన" – నోవహువలె దాన్ని మనము అంగీకరించవలసి ఉంది.

హెబ్రీయులకు 11:7లో "విశ్వాసమునుబట్టి ... నోవహు ఓడను సిద్ధము చేసెను." విశ్వాసమునుబట్టి నోవహు లోబడెను. వాస్తవానికి, తన విధేయతవలన నోవహు తన విశ్వాసాన్ని కనుపరచాడు. "జలప్రళయము వస్తుందని దేవుడు చెప్పాడు, నేను దాన్ని నమ్ముతున్నాను" అని నోవహు చెప్పి దేవుడు తనకు చెప్పినట్లు ఓడను సిద్ధపరచకయుంటే తక్కిన ప్రతివానివలె నోవహును కొట్టుకొనిపోయి ఉండేవాడే. స్నేహితులారా, దేవుని దృష్టిలో అంగీకారమైన విశ్వాసము దేవుడు ఏమి సెలవిచ్చాడో దాన్ని చేయునట్లు చేయు విశ్వాసమే. ఆలాటి విశ్వాసాన్ని గూర్చి పౌలు మాట్లాడాడు – "ప్రేమవలన కార్య సాధకమగు విశ్వాసమే" (గలతీయులకు 5:6). యాకోబు యిలా అన్నాడు,

> ఆలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును ... మనుష్యుడు విశ్వాస మూలమున మాత్రముకాక క్రియల మూలముననే నీతిమంతుడని యెంచబడును ... ప్రాణములేని శరీరమేలాగు మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసమును మృతము (యాకోబు 2:17-26).

దీనికి తోడు, దేవుడు ఏమి సెలవిచ్చాడో నోవహు అదే జరిగించాడు. ఓడను వృద్ధి చేయడానికి ఏమి చేయాలో అనే ఏ సలహాను కూడ అతడు దేవునికి సూచించలేదు. లోకము రక్షింపబడగలిగే శ్రేష్ఠమైన మార్గాన్ని అతడు ప్రతిపాదించలేదు. అతి శ్రేష్ఠమైన దానిని దేవుడెరుగుననే గ్రహింపుతో, దేవుడు సెలవిచ్చినట్టే నోవహు చేసాడు. "నోవహు అట్లు చేసెను" అని లేఖనాలు రెండుసార్లు అన్నాయ్ (ఆదికాండము 6:22; 7:5). ఈ పాఠము నేడు మనకు కావాలి. దేవుని సంఘం మీదను, రక్షించు ఆయన సంకల్పం మీదను, ఆయనను ఆరాధించు విధానంలోను మనుష్యులు అనేకమైన "అభివృద్ధులను" చేపట్టారు. తత్ఫలితంగా దేవుడు చెప్పిన దానిమీద అభిలాష లేకపోయింది. మరియు సహజమైన తబ్బిబ్బును విభజనయు వచ్చాయి. దేవుడు ఆనందించడు. తన సొంత ఉద్దేశాలను కలపకుండ దేవుడతనికి ఏమి చెప్పాడో దాన్ని చేసినందున నోవహు రక్షింపబడ్డాడు - నీవును, నేనును రక్షింపబడే మార్గమదే.

## అతడు ధైర్యవంతుడు

నోవహు హేళనలో పాలుపొందాడని నేను నమ్ముతాను. పెద్ద ఓడను నిర్మించే ప్రయాసను చూచి జనులు నవ్వుతున్నట్టును, హేళన చేస్తున్నట్టును నేను వినగలను: "ముసలివాడైన నోవహు పిచ్చివాడయ్యాడు! వర్షం కురవబోతుందని అతడంటాడు. 'జలప్రళయం' వస్తుందని కూడ అతడంటాడు. ఆలాటి సంగతులను ఎవడు విన్నాడు? ఈ జలప్రళయం భూమిని నాశనం చేస్తుందని అతడంటాడు! దేవుడు భూమిని ఎన్నడైన నాశనం చేశాడా? లేదే!" అప్పుడు వారు తమ తలలను ఆడించి వెళ్లిపోయి ఉండవచ్చు. ఏదెను తోటలోని ఆకులు మంచుతో సహితము ఎన్నడు తడి కాలేదని కొందరు ప్రజలు నమ్ముతారు. అవును, నోవహు ఈ హేళనలోను, గద్దింపులోను పాలుగలవాడే.

శతాబ్దాల తరువాత, అపహాసకుల యొక్క అపహాస్యాన్ని పేతురు సూచించాడు. దేవుని దినపు రాకడను గూర్చి కూడ జనులు ఆలాగే ప్రవర్తిస్తారని పేతురు వ్రాశాడు: "ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభమునందున్నట్టే నిలిచియున్నదే" అని కొందరు అపహాసకులు చెప్పనారంభిస్తారని పేతురు ఎరుగును (2 పేతురు 3:4). నీటివలన భూమి ఎన్నడూ నాశనము చేయబడనందున పూర్వికులు అపహసించినట్టే, నేటి లోకము అగ్నిచే ఎన్నడును నాశనము చేయబడదని కడవరి దినములలోని అవిశ్వాసులు అంటారు. వారు ఒక విషయాన్ని మరచిపోయినట్టు పేతురు చెప్ప బూనుకొన్నాడు!

> ఏలయనగా పూర్వమునుండి ఆకాశముండెననియు, నీళ్లలోనుండియు నీళ్లవలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యమువలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు. ఆ నీళ్లవలన అప్పుడున్న లోకము నీటివరదలో మునిగి నశించెను. అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు అగ్నికొరకు నిలువచేయబడినవై, అదే వాక్యమువలన భద్రముచేయబడియున్నవి (2 పేతురు 3:5-7).

నోవహు ఓడ నిర్మాణము చేయుచుండగా నవ్వినవారి అవిశ్వాసపు సంఘటనతో అవిశ్వాసులైనవారి అవిశ్వాసాన్ని క్రీస్తు కూడా పోల్చారు:

> నోవహు దినములు ఏలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును ఆలాగే ఉండును. జలప్రళయమునకు ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్లిన దినమువరకు, వారు తినుచు త్రాగుచు పెండ్లిచేసికొనుచు పెండ్లికిచ్చుచునుండి జలప్రళయమువచ్చి అందరిని కొట్టుకొనిపోవువరకు ఎరుగకపోయిరి; ఆలాగుననే మనుష్యకుమారుని రాకడ ఉండును (మత్తయి 24:37-39).

నిర్లక్ష్యంగా చూచే నవ్వును ఎదుర్కోగలిగిన సహనముతో కూడిన ధైర్యం నోవహుకు ఉంది. దేవుడు సంకల్పించిన ప్రకారము జీవింపగోరి ఆయన సంకల్పం ప్రకారమే రక్షింపబడగోరిన జనులు నేడు హేళనను సహింప సిద్ధపడియుండాలి. దీన్ని గమనించుడి, ఏదియెలాగున్నా, తను ఓడను కట్టుచున్నప్పుడు అనేకులు నోవహు చేసే పనికి నవ్వారు. *అయితే వరద నీరు పొర్లిపారుకుంటూ వచ్చి భూమి నీటిమయమైన నిరాకారములోనికి తిరిగి వెళ్లినప్పుడు ఎవడును అతని అపహసించలేదు!* అపహసించే లోకానికి యిది ఎంతటి గొప్ప హెచ్చరికయై ఉంది. అక్షరార్థంగా "అది చావుకు తనకు తానే నవ్వుకుంటుంది"! ఈ ఆలోచన రేకెత్తించే ఈ సత్యాన్ని పేతురు యిలా తెలిపాడు:

> దేవుడు వారిని విడిచిపెట్టక ... మరియు ఆయన పూర్వకాలమందున్న లోకమును విడిచిపెట్టక, ... జలప్రళయమును రప్పించినప్పుడు, నీతిని ప్రకటించిన నోవహును మరి యేడుగురిని కాపాడెను. ... భక్తులను శోధనలోనుండి తప్పించుటకును, దుర్నీతిపరులను ముఖ్యముగా మలినమైన దురాశ కలిగి ... తీర్పుదినమువరకు కావలిలో ఉంచుటకును, ప్రభువు సమర్థుడు (2 పేతురు 2:4-9).

## అతడు కనికరముగలవాడు

జనులు నశించిపోవాలని దేవుడు కోరటంలేదు. వారాయనతట్టు తిరిగినట్టయితే రక్షింపబడేవారే. నోవహు ద్వారా జనులను తనవైపు మళ్లించుకోవడానికి ప్రయత్నించే ఒక మార్గమైయుంది. 2 పేతురు 2:5 ప్రకారము నోవహు "నీతిని ప్రకటించినవాడు."

కనీసం రెండు మార్గాల్లో నోవహు ప్రకటించియుండవచ్చు: తన జీవితమువలనా, తన కార్యములవలనా! నోవహు ఓడను నిర్మించగా కేవలము వడ్రంగి చేసిన దానికంటే అధికంగా చేసాడు. అతని ఓడ నిర్మాణ స్థలమే అతని ప్రసంగ వేదిక. తన సుత్తి యొక్క మోతయే అతని స్వరము. అతడు దినము వెంట దినము, వారము వెంట వారము, నెల వెంట నెల, సంవత్సరము వెంట సంవత్సరము, పని చేసాడు. గొడ్డలి యొక్క ప్రతి దెబ్బయు, సుత్తి యొక్క ప్రతి మోతయు, రంపము యొక్క ప్రతి కోతయు తన సాటి మానవునకు అతడు ప్రసంగించిన పాఠమైయుంది. అతని ప్రతి ప్రయాసలో దేవునియందు నమ్మికయుంచినట్టును, దేవుని శక్తియందు నమ్మికయుంచినట్టును, ఓడను నిర్మించుమని ఆయన ఆజ్ఞాపించినప్పుడు దేవుడు చెప్పిందే ఆయన అర్థమని నమ్మినట్టును సూచించింది.

ఇతరుల ఆత్మలయందు అభిలాషగలవాడై తాను మాత్రమే రక్షింపబడాలనే కోరికలేనివాడై, మారుమనస్సు పొందవలెనని మాటిమాటికి జనులను అతడు పిలిచియుండవచ్చు.

అలా "నీతిని ప్రకటించేవారు" నేడు మనకు అవసరం! క్రైస్తవులని చెప్పుకునే అనేకులు, యితరుల ఆత్మల సంగతి ప్రక్కనుంచి తమ సొంత ఆత్మల విషయంలోనే అభిలాష లేనివారుగా ఉంటారు. అట్టివారు నీతిని ప్రకటించువారైయుండరు. వారి జీవితాల్లో గాని, మాటలలో గాని దేవుడు గోచరించడు. ఇతరుల ఆత్మలను గూర్చిన అక్కర ఎన్నడూ గొప్పగా లేదు. అయితే అలక్ష్యపు అల సంఘాన్ని కొట్టినట్టు కన్పిస్తుంది. హృదయము లేని సంఘము నిరీక్షణ లేని లోకంతో సమానమైయుంటుంది! ఇతరుల ఆత్మలయందు మనం నిజంగా శ్రద్ధగలవారమైతే, నోవహువలె మనము "నీతిని ప్రకటించువారమై" ఉంటాం.

అతని ప్రకటనవలన, నోవహు "లోకము మీద నేరస్థాపన చేసినట్టు" హెబ్రీయులకు 11:7 అంటుంది. అది ఎలా సంభవించింది? *లోకము దాన్ని నిరాకరించింది!* లోకాన్ని రక్షించే సువార్తయే లోకమునకు శిక్ష విధించునని నీవెప్పుడైన ఆగి ఆలోచించావా? క్రీస్తు యిలా అన్నారు,

> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు. ఆయనయందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను (యోహాను 3:16–18).

దేవుడు ఆజ్ఞను ఎప్పుడు జారీచేసినా, అందులో రెట్టింపు వాగ్దానము చేర్చబడి ఉంటుంది – విధేయులైనవారికి దీవెన వాగ్దానము, శిక్ష అవిధేయులైనవారికి వాగ్దానము. నేడు మనము సత్యాన్ని ప్రకటించినప్పుడు అవిధేయులు శిక్షకు లోనౌతారు. విధేయులు దీవించబడతారు. నమ్మి, మారుమనస్సు పొంది, ఒప్పుకొని, బాప్తిస్మము పొందునట్లు ఒక సువార్త ప్రసంగికుడు వినిపిస్తుండగా నీవు విన్నప్పుడు అతని సందేశములో భాగాన్ని కాని, మొత్తాన్ని కాని నీవు నిరాకరించినట్టయితే నిజానికి నీకు నీవే శిక్ష విధించు కొంటున్నావు. ఈ భావనతో నోవహు లోకంపై నేరస్థాపన చేసాడు. ఎందుకంటె వారతని ఉపదేశాన్ని నిరాకరించారు.

ఒక విధంగా, నోవహు అంత విజయవంతమైన ప్రసంగికుడు కాదు. తనకు తోడు అంతగా చెప్పాలంటే ఏడుమందిని మాత్రమే రక్షించగలిగాడు. అందరు కలిసి మొత్తము ఎనిమిది మంది మాత్రమే. ఆ నీటి ద్వారా ఎనిమిది మంది మాత్రమే రక్షింపబడ్డారు (1 పేతురు 3:20). ఎనిమిది అంటే చాల చిన్న గుంపు మానవ *జాతి అంతటిలో* ఎనిమిది మందిని గూర్చి ఆలోచించు. ఏదియెలాగున్నా, దేవుని కృపవలన లోకాన్ని మానవాళిచే నింపటానికిని మానవజాతికి సరిక్రొత్త ప్రారంభం యివ్వడానికిని ఆ ఎనిమిదిమంది సరిపోయారు. నమ్మకమైన ప్రకటన ఎల్లవేళలా దాని ఫలితాలనిస్తుంది. దేవుని ప్రమాణాలవలన కొద్దిమందికి రక్షణ విజయమే అవుతుంది.

## అతడు కృతజ్ఞతగలవాడు

ఎట్టకేలకు ఆ సమయమొచ్చింది. నిర్మాణ కార్యక్రమం పూర్తియైనప్పుడు, ఓడ యొక్క ద్వారము గుండా నోవహును అతని కుటుంబమును లోపలికి వెళ్లారు. అప్పుడు "యెహోవా ఓడలో అతని మూసివేసెను" (ఆదికాండము 7:16).

దేవుడు తన దీర్ఘశాంతములో కనిపెట్టుతునే ఉన్నాడు. మారుమనస్సు రాలేదు. నీతి తీర్పుకు సమయమొచ్చింది! "... మహాగాధజలముల ఊటలన్నియు ఆ దినమందే విడబడెను, ఆకాశపు తూములు విప్పబడెను. నలుబది పగళ్లును నలుబది రాత్రులును ప్రచండ వర్షము భూమిమీద కురిసెను" (ఆదికాండము 7:11, 12).

మానవజాతిని నీటి వరద ముంచివేసిన విపత్తును గూర్చిన నమ్మిక లోకములోని అనేకజాతుల పారంపర్యంలో ఉంది. అంతకంటె శక్తివంతమైన ఎక్కువ భయానకమైన గొప్ప జలప్రళయముకంటె ఎక్కువ భయపెట్టే తీర్పు సాధనను దేవుడు ఉపయోగించలేదు. ఇంత గొప్ప మహా విపత్తును వీక్షించ ప్రయత్నించడంలో 1888లో పెనిన్సిలేవియా పిట్స్‌బర్గ్ దగ్గర జాన్స్‌టౌన్ వరదనుగూర్చి ఒకడు తలంచవచ్చు. అందులో సుడిగుండాలు తిరుగుతూ పొంగుకొంటూ వచ్చిన నీటివరదలో పదివేలమంది చనిపోయారు. అది ఎంత భయంకరమైనదైన నోవహునాటి విపత్తు మరియెంతో ఘోరమైయింది. ఈ సంభవాన్ని గూర్చిన కళాకారుని యొక్క చిత్రాలు నశించిపోయే మనుషులయొక్కయు జంతువులయొక్కయు బాధ, ఆవేదన తలపోస్తూ ఉండింది. ఉద్రేకం కలిగించే మాటలు పొలుచే, వక్తలుచే వ్రాయబడ్డాయి. అయితే వర్ణించడానికి ఈ జలప్రళయము అలవికానంత గొప్పదియు, పెద్దదియు, భయానకమైనదియునైయున్నది. అయితే కేవలం బైబిలు చెప్పినట్టే మనం దీన్ని విడిచిపెడదాం:

> ఆ ప్రచండ జలములు భూమిమీద అత్యధికముగా ప్రబలినందున ఆకాశమంతటి క్రిందనున్న గొప్ప పర్వతములన్నియు మునిగిపోయెను. పదిహేను మూరల యెత్తున నీళ్లు ప్రచండముగా ప్రబలెను గనుక పర్వతములును మునిగిపోయెను. అప్పుడు పక్షులేమి పశువులేమి మృగములేమి భూమిమీద ప్రాకు పురుగులేమి భూమిమీద సంచరించు సమస్త శరీరులేమి సమస్త నరులేమి చచ్చిపోయిరి. పొడి నేలమీదనున్న వాటన్నిటిలోను నాసికారంధ్రములలో జీవాత్మ సంబంధమైన ఊపిరిగలవన్నియు చనిపోయెను (ఆదికాండము 7:19-22).

మరణము! మరణము! మరణము! జలప్రళయము సార్వత్రికమైన మరణమును తెచ్చింది. నోవహును అతని కుటుంబమును మాత్రమే సజీవులుగా మిగిలిపోయారు. ఎందుకు? ఎందుకంటే దేవుడేమి చెప్పాడో నోవహు దాన్ని చేసాడు.

ఎట్టకేలకు జలప్రళయము నిలిచిపోయింది. నోవహు లోకము యొక్క స్థితిని తెలిసికోవాలనే ఆతురతతో ఒక కాకిని పంపాడు. ఆ అపవిత్రమైన పక్షి, మాంసాన్ని తినే జీవియై తిరిగి రాలేదు. తరువాత నోవహు పావురాన్ని పంపుతాడు "నీళ్లు భూమి అంతటిమీద నున్నందున తన అరకాలు నిలుపుటకు దానికి స్థలము దొరకలేదు గనుక ఓడలోనున్న అతనియొద్దకు తిరిగి వచ్చెను; ..." (ఆదికాండము 8:9). నోవహు

రెండవసారి పావురాన్ని పంపినప్పుడు తన నోటియందు ఒలీవ ఆకును ఉంచుకొని తిరిగి వచ్చెను. జలప్రళయము నిలిచిపోయి నీళ్లు ఆరిపోసాగినట్లు దీనివలన నోవహు తెలిసికొన్నాడు. ఇందులో, నోవహు పట్టువీడని తనానికిని నిలకడగానుండు స్థితికిని మాదిరియైయున్నాడు. మొదటి పావురము తిరిగి వచ్చుటతో అతడు ఆగలేదు. దానికి బదులు, తాను కోరిన జవాబు దేవుడిచ్చేవరకు రెక్కలుగల వేగులవారిని అతడు పంపుతునే ఉన్నాడు. మనలో ఎక్కువమంది తేలికగా నిరాశపడతారు. క్రైస్తవ జీవితాన్ని జీవించడంలో, దేవుని వాక్యాన్ని చదవడంలో, గ్రహించడంలో లేదా వ్యక్తిగతమైన పని చేయడంలో కొద్ది ప్రయాసను చేసి, మనం ఊరకనే మానుకొంటాం. పట్టువీడని నోవహులా మనముండాలి.

వరద జలాలు ఆరిపోయినప్పుడు లోకానికి నూతన ప్రారంభం యివ్వబడింది. నోవహు నూతనంగా ప్రారంభించినట్టి శ్రేష్ఠమైన మరొక మార్గాన్ని నేను ఎరుగలేను: “అప్పుడు నోవహు యెహోవాకు బలిపీఠము కట్టి ... ఆ బలిపీఠం మీద దహనబలి అర్పించాడు” (ఆదికాండము 8:20). దేవుడు ఆ బలిని అంగీకరించి అద్భుతమైన వాగ్దానాన్ని చేసాడు. ఇప్పుడు మానవ కుటుంబం తిరిగి యిలాంటి సార్వత్రికమైన విపత్తు రాదని నమ్మికతో విత్తనం విత్తి కోత కోసుకోవచ్చు. దేవుడు నోవహుతో యిలా అన్నారు: “భూమి నిలిచియున్నంతవరకు వెదకాలమును కోతకాలమును శీతోష్ణములును, వేసవి శీతకాలములును రాత్రింబగళ్లును ఉండక మానవు” (ఆదికాండము 8:22).

దేవుడు నోవహుతో చేసిన నిబంధనకు గుర్తుగా ధనుస్సును యిచ్చెను. నిశ్చయముగా ప్రకృతి దృశ్యాలలో ధనుస్సు బహు రమ్యమైన దృశ్యమైయుంది. ఆకాశాన్ని భూమిని కలిపినట్టు ఆకాశంపైన కనిపించే ఆ అర్ధచంద్రాకారాన్ని చూచి అందరు ఆశ్చర్యంతో నిలిచిపోతారని నేను నమ్ముతాను. ఏదియెలాగున్నా, నేను దీన్ని నీకు గుర్తుచేస్తాను: ఈ ధనుస్సు తుఫాను మేఘాల తరువాత యింకనూ వస్తున్నట్టే ఆ ధనుస్సు జలప్రళయము తరువాత వచ్చింది. ధనుస్సులు మేఘాలు లేని, వర్షాలు లేని దినాల్లో కనుపించవు. ప్రతికూలమైన, విచారకరమైన, మరియు కష్టాలతో కూడిన దినాలలో, దేవుని కనికరమనే, ధనుస్సులు ఆలాగే బహు తేటగా కనుపిస్తాయ్.

## ముగింపు

అప్పుడు, ఇక్కడ “మానవ జాతిని రక్షించిన మనిషి” కథ ఉంది. నోవహు జీవితపు చివరి దృశ్యంపై కనికరమనే వస్త్రాన్ని మనం పరుస్తాం, అది ఒక బలహీనమైన సమయం (ఆదికాండము 9:20-23). “అతని బలములలో మనం నోవహువలెనుందాం. అతని బలహీనతలలో కాదు” అని చెప్పుదాం.

నోవహునుండి మనం అనేక పాఠాలు నేర్చుకోగలం; అందులో ప్రత్యేకించి, దేవుడు ఏమి చేయనాజ్ఞాపించాడో దానికి అతడు లోబడినందున అతడు దేవునిచే రక్షించబడ్డాడని నేర్చుకుందాం. 1 పేతురు 3:20, 21లో నేటి మన రక్షణ నోవహు యొక్క రక్షణతో పోల్చబడింది:

> దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండినప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైనవారియొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్లి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటిద్వారా రక్షణపొందిరి. దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే.

నూతన ప్రపంచంలోనికి ఓడలోనుండి నోవహు దిగాడు, సరిక్రొత్తగాను, పవిత్రంగాను, నీటుగాను (శుభ్రంగాను) అది ఉంది. ఆలాగే, నీవు నేను క్రీస్తునందు నమ్మికయుంచి మన పాపములనుండి మారుమనస్సు పొంది ఆయన నామాన్ని ఒప్పుకొని, బాప్తిస్మమందు పాపక్షమాపణ నిమిత్తము పాతిపెట్టబడినప్పుడు నూతన జీవములోనికి వచ్చినవారమై, దేవుని చేతివలన శుద్ధిచేయబడినవారమై ఉంటాం!

మరొక సత్యాన్ని గుర్తుచేసికొందాం: నాశనమైనవారు సిద్ధపడినవారై నీళ్లు వారిమీద పొర్లినప్పుడు సిద్ధపడాలనే ఆలోచన వారికి వచ్చియుంటుందని నేను నమ్ముతాను – అయితే ఓడ మూసివేయబడింది. ఆలాగే సువార్తకు లోబడియుండుటలో నేడు అనేకులు జాగుచేయుచున్నారు. ఏదో ఒక దినం, అది బహు ఆలస్యమైనట్టు రుజువు చేయబడుతుంది! పేతురు యిలా అన్నాడు,

> కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు. అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును (2 పేతురు 3:9, 10).

ఆలస్యము చేయవద్దు. అపహసించవద్దు. విధేయతతో నిన్ను నీవు ప్రభువుకు అప్పగించుకో.

**నేర్చుకోవలసిన పాఠము:**
**నీ చుట్టునున్నవారు ఎలా జీవించినా**
**నీవు దేవునికి నమ్మకంగా ఉండు.**

---

సూచన

[1]The title and much of the material in this lesson are from Clarence Macartney, *Sermons on Old Testament Heroes* (New York: Abingdon Press, 1935), 9-20.

# సొలొమోను

# అత్యంత జ్ఞాని, మహా బుద్ధిహీనుడు

*మూల వాక్యము: 1 రాజులు 3:3–11:43*

1961లో, టెహలక్, ఓక్లహోమాలో ("ఎస్కేప్ మెకానిజమ్స్") "తప్పించుకొను విధానములు" అనేదాన్ని గూర్చి ఒక మనోతత్వ శాస్త్రవేత్త మాట్లాడగా విన్నాను. అత్యంత ఆతురతనుండి తాత్కాలికంగా మనలను మనము కప్పుకొనడానికి మనమందరము కొంతమేరకు వీటిని ఉపయోగిస్తాం. హేతువు మాత్రముచే వివరించు, అణచివేయు, ప్రబలకుండ చేయు, వ్యతిరేకమైన దిశలో అమితముగా నటించు, (స్పందించు) కాదను అనే విధానాలను ఆ వక్త పేర్కొన్నాడు. వాటిలో ఒక ప్రత్యేకమైనది సొలొమోను యొక్క ఆలోచనను వర్ణిస్తున్నట్టుంది. తప్పించుకొనే మనోతత్వ శాస్త్రవేత్తలు "లాజిక్ టైప్ కంపార్టుమెంటేషన్" అని పిలిచారు. వారి మనస్సులో రెండు కంపార్టుమెంట్స్ ఉండినట్టుగా ప్రజలు కొన్నిసార్లు ప్రవర్తిస్తారని అతడన్నాడు, అందులో ప్రతిదానికి దాని సొంత విలువలు ఉంటాయ్, ఒకదానితో ఒకటి నేరైన సంఘర్షణ కలిగేలా ఉంటాది. కొంతమందికి యిది అవసరం. ఎందుకంటె రెండు విధాలైన మనో భావాలు కలిగినట్లు వారు జీవిస్తారని అతడన్నాడు. దీనికి ఉదాహరణగా, ఒకడు ప్రజాపరిపాలనయందు, సమాన హక్కులయందు నమ్మిక ఉంచుతాడు. ఈలాటి వ్యక్తికి మరొక ఉదాహరణ అతడు మతము వ్యాపారము కలువకూడదంటాడు. (తనకు సంబంధించినంతమట్టుకు) అతడు యథార్థవంతుడును స్వచ్ఛమైనవాడే. తన మత సంబంధమైన ఒప్పుదలయందు ఆదివారము మతస్థుడై ఉంటాడు. అయితే వారమంతటిలో తన వ్యాపార కార్యకలాపము లందు అధర్మానికి వెనుదీయనివాడైయుంటాడు. గుర్తుంచుకోవలసిన ఒక ప్రాముఖ్యమైన వాస్తవం ఆలాటి వ్యక్తి తన కార్యములోను, స్వభావ లక్షణములోను పొసగనివాడైయున్నట్టు ఎరుగక ఉంటాడని ఆ మనోతత్వశాస్త్రవేత్త చెప్పాడు. సొలొమోనుకు ఆలాటి సమస్య ఉన్నట్టు విదితమైయుంది.

సొలొమోను బైబిల్లో మహా జ్ఞానియు, మహా బుద్ధిహీనుడైయున్నట్టు చూడనగును. సొలొమోను మనస్సులో రెండు వేరైన ప్రత్యేకమైన కంపార్టుమెంట్స్ ఉన్నట్టు దాదాపుగా కనిపిస్తుంది: ఒకటి మహా జ్ఞానియై తన ప్రజలకు సలహాల నివ్వటానికి భద్రం చేయబడింది; రెండవది, తీవ్రమైన బుద్ధిహీనత. వ్యక్తిగతమైన నిర్ణయాలు చేయడానికి అది ఉపయోగింపబడింది.

సొలొమోను జీవితము ప్రధానంగా *తారతమ్యాలు* గలదియైయుంది. అతనికి మహిమాయుక్తమైన ఆరంభముంది. అతని తల్లిదండ్రులైన దావీదు, బత్షెబలు

పాపమువలన వారి మొందటి కుమారుని కోల్పోయి యితని జన్మను గొప్ప కృతజ్ఞతతో స్వీకరించారు. దావీదు అతనికి "సొలొమోను" లేక "నెమ్మదియైనవాడు" అని పేరుపెట్టాడు. నెమ్మదికరమైన పరిపాలన అతనికుండాలనే కోరికతో యిలా చేసినట్టున్నాడు. దేవుడు అతనికి అంతకంటెను "యదీద్యా" అక్షరార్థంగా "యెహోవాకు ప్రియుడనే" ఉన్నతమైన నామాన్ని అతనికిచ్చాడు. అక్షరార్థంగా అతడు "ప్రజలకు జన్మించి" తన తండ్రి మరణానంతరం పద్దెనిమిది సంవత్సరములు రాక మునుపే సింహాసనమెక్కుతాడు. మనస్సు ఊహించగలిగినంత అతి పవిత్రమైన మంచి భవిష్యత్తు కలిగిన యువకులలో అతడొకడు. ఏదియెలాగున్నా, కేవలం నలభై సంవత్సరములు ముందుకు మనం చూచినప్పుడు – అరవై సంవత్సరములలోపే వ్యర్థముగా వ్యయపరచబడి – పతనము కానున్న సామ్రాజ్యముచే కలతచెందాడు. సొలొమోను జీవితంలో మనకు పాఠాలను కనుగొనవచ్చు.

## అత్యంత జ్ఞాని

మొదటి రాజులు ఆరంభ అధ్యాయాల గుండా మనము వెళ్లుతూ ఉంటే సొలొమోను జ్ఞానానికి పలు రుజువులు మనకు కనిపిస్తాయి:

*మొదటిది, తొలి కోర్కెలలో సొలొమోను జ్ఞానియై ఉన్నాడు.* రాజుగా అతని తొలి కార్యములలో ఒకటి, ప్రత్యక్ష గుడారము నిలిచియున్న గిబియోను యొక్క ఉన్నత స్థలమును సందర్శించుట. అక్కడ మోషే బలిపీఠము మీద వెయ్యి దహన బలులను అతడు అర్పించాడు. అతడక్కడుండగా రాత్రివేళ కలలో దేవుడతనికి ప్రత్యక్షమై "నేను నీకు దేని నిచ్చుట నీకిష్టమో దాని నడుగుమని" దేవుడు అతనితో సెలవిచ్చెను (1 రాజులు 3:5).

నీకు ఆలాటి కోరుకునే అవకాశము యివ్వబడినట్టయితే నీవేమి కోరుకుంటావ్? దీర్ఘ ఆయువునా? ధనమునా? ఘనతనా? సొలొమోను జ్ఞానాన్ని కోరుకున్నాడు:

> సొలొమోను ఈలాగు మనవి చేసెను "... నా దేవా యెహోవా, నీవు నా తండ్రియైన దావీదునకు బదులుగా నీ దాసుడనైన నన్ను రాజుగా నియమించి యున్నావు; అయితే నేను బాలుడను, కార్యములు జరుపుటకు నాకు బుద్ధి చాలదు; నీ దాసుడనైన నేను నీవు కోరుకొనిన జనుల మధ్య ఉన్నాను; వారు విస్తరించియున్నందున వారిని లెక్కపెట్టుటయు వారి విశాలదేశమును తనిఖీ చేయుటయు అసాధ్యము, ఇంత గొప్పదైన నీ జనమునకు న్యాయము తీర్చగలవాడు ఎవ్వడు? కాబట్టి మంచి చెడ్డలు వివేచించి నీ జనులకు న్యాయము తీర్చునట్లు నీ దాసుడనైన నాకు వివేకముగల హృదయము దయచేయుము" (1 రాజులు 3:6-9).

యౌవనులారా, ఆలకించుము: నీవేమైయున్నావు ఈ జీవిత కాలములో ఏమి కానున్నావు అనేవాటిని నీ లక్ష్యాలు, నీ గమ్యాలు ఎక్కువరకు తీర్మానిస్తాయి. ఏది ప్రాముఖ్యమైందో దాన్ని సంపాదించడానికి – భౌతికమైన ఆస్తులకంటె – క్రైస్తవ శీలము, యథార్థత మరియు మంచి పేరు సంపాదించుకొనడానికి ప్రయత్నించు. సొలొమోను జ్ఞానమనే దీవెన కోరినందున అతడు యింకనూ అనేకమైన దీవెనలు కూడ పొందాడు:

> సొలొమోను చేసిన యీ మనవి ప్రభువునకు అనుకూలమాయెను గనుక దేవుడు అతనికి ఈలాగు సెలవిచ్చెను "దీర్ఘాయువునైనను ఐశ్వర్యమునైనను నీ శత్రువుల ప్రాణమునైనను అడుగక, న్యాయములను గ్రహించుటకు వివేకము అనుగ్రహించుమని నీవు అడిగితివి. నీవు ఈలాగున అడిగినందున నీ మనవి ఆలకించుచున్నాను; బుద్ధి వివేకములు గల హృదయము నీకిచ్చుచున్నాను; పూర్వికులలో నీవంటివాడు ఒకడును లేడు, ఇకమీదట నీవంటివాడొకడును ఉండడు. మరియు నీవు ఐశ్వర్యమును ఘనతను ఇమ్మని అడుగకపోయినను నేను వాటిని కూడ నీకిచ్చుచున్నాను; అందువలన నీ దినములన్నిటను రాజులలో నీవంటివాడొకడైనను నుండడు. మరియు నీ తండ్రియైన దావీదు నా మార్గములలో నడచి నా కట్టడలను నేను నియమించిన ధర్మమంతటిని గైకొనినట్లు నీవు నడచి వాటిని గైకొనిన యెడల నిన్ను దీర్ఘాయుష్మంతునిగా చేసెదను అనెను" (1 రాజులు 3:10–14).

అనేక సంవత్సరాల క్రిందట, రాజ కుమారియైన విక్టోరియా ఇంగ్లాండు రాణియై ఉంది, అప్పుడు లార్డ్ మెల్‌బర్న్ బైబిలు తెరచి యువతియైన ఆ రాణికి సొలొమోను తీర్మానపు కథను చదివి వినిపించాడు. ప్రజాధికారులలో ప్రతి ఒక్కడు సొలొమోను కన్నట్టు కలయు, అతడు చేసినట్టు తీర్మానమును కలిగియుండటం అద్భుతము కాదా!

*రెండవది, యితరులతో తన కార్యకలాపములందు సొలొమోను జ్ఞానియైయున్నాడు.* అతని జ్ఞానమును గూర్చిన పలు ఉదాహరణలు దైవప్రేరేపితము కాని పారంపర్యము రానున్న వారికిచ్చింది. వాటిలో ఒకటేమంటే సొలొమోను దర్శనమునకు షేబ దేశపు రాణి వచ్చినప్పుడు ఆమె అతనికి రెండు పూబంతులను కొని వచ్చిందట. ఒకటి నిజమైంది, రెండవది కృత్రిమమైంది. పనివానిని ఈ సందర్భంకొరకు చేయుమని ఆమే ఆదేశించిందట. అది ఎంత సజీవంగా చేయబడిందంటే నిజమైనవాటికిని కృత్రిమమైనవాటికిని తేడా చెప్పడం అసాధ్యమన్నట్టు చేయబడ్డాయట. ప్రఖ్యాతిగాంచిన సొలొమోను జ్ఞానమునకు పరీక్షగా, నిజమైనవాటిని కోరుకొమ్మని ఆమే సవాలు చేసిందట. ఆ విషయాన్ని గూర్చి ఒక్క క్షణంపాటు దిగ్భ్రమ చెందినమీదట, రాజనగరు కిటికీ వెలుపట తేనెటీగలు గుమికూడినట్టు రాజు గమనించాడు. "కిటికీ తెరువుము" అని అతడు ఒక సేవకునికి ఆజ్ఞాపించాడు. తేనెటీగలు లోనికి వచ్చి నిజమైన పూవులమీద వాలాయి. ఇందులో సొలొమోను యొక్క వివేకము ప్రదర్శింపబడింది. ఆ కథ ప్రకారము, సొలొమోను జ్ఞానముచేత షేబదేశపు రాణి బహుగా ముగ్ధురాలయింది (1 రాజులు 10:7 గమనించు).

తన కల తరువాత కొద్ది కాలములో జరిగిన సంభవం సొలొమోను జ్ఞానానికి ఉదాహరణగా లేఖనాలు కేవలం ఒకదాని నిచ్చాయి:

> తరువాత వేశ్యలైన యిద్దరు స్త్రీలు రాజునొద్దకు వచ్చి అతని ముందర నిలిచిరి వారిలో ఒకతె యిట్లు మనవి చేసెను "నా యేలినవాడా చిత్తగించుము, నేనును ఈ స్త్రీయును ఒక యింటిలో నివసించుచున్నాము; దానితో కూడ ఇంటిలో ఉండి నేనొక పిల్లను కంటిని. నేను కనిన మూడవ దినమున ఇదియు పిల్లను కనెను. మేమిద్దరమును కూడనున్నాము, మేమిద్దరము తప్ప ఇంటిలో మరి యెవరును లేరు. అయితే రాత్రియందు ఇది పడకలో తన పిల్లమీద పడగా అది చచ్చెను. కాబట్టి మధ్య రాత్రి యిది లేచి నీ దాసినైన నేను నిద్రించుచుండగా వచ్చి, నా ప్రక్కలోనుండి నా బిడ్డను తీసికొని తన కౌగిటిలో పెట్టుకొని, చచ్చిన తన పిల్లను నా కౌగిటిలో ఉంచెను. ఉదయమున నేను లేచి నా పిల్లకు పాలియ్య చూడగా అది చచ్చినదాయెను; తరువాత

ఉదయమున నేను పిల్లను నిదానించి చూచినప్పుడు వాడు నా కడుపున పుట్టినవాడు కాడని నేను తెలిసికొంటిని," అంతలో రెండవ స్త్రీ "అది కాదు; బ్రదికి యున్నది నా బిడ్డ చచ్చినది దాని బిడ్డ అని చెప్పగా" ఆమె "కాదు, చచ్చినదే నీ బిడ్డ బ్రదికియున్నది నా బిడ్డ అనెను." ఈ ప్రకారముగా వారు రాజ సముఖమున మనవి చేయగా (1 రాజులు 3:16-22).

సాక్ష్యాధారాలు లేని కారణాన నేటి ఒక న్యాయాధిపతి ఈ కేసును త్రోసివేసేవాడే. కాని సొలొమోను యొక్క అంతర్ దృష్టిగల ప్రత్యుత్తరం ఆశ్చర్యంగా ఉంటుంది:

(రాజు) "కత్తి తెమ్మని" ఆజ్ఞ యిచ్చెను. వారు ఒక కత్తి రాజసన్నిధికి తేగా రాజు "రెండు భాగములుగా బ్రదికియుండు బిడ్డను చేసి సగము దీనికిని సగము దానికిని చెరిసగము ఇయ్యవలసినదని" ఆజ్ఞ ఇచ్చెను. అంతట బ్రదికియున్న బిడ్డయొక్క తల్లి తన బిడ్డ విషయమై పేగులు తరుగుకొని పోయినదై, రాజునొద్ద "నా యేలినవాడా, బిడ్డను ఎంతమాత్రమును చంపక దానికే యిప్పించుమని" మనవి చేయగా, ఆ రెండవ స్త్రీ "అది నాదైనను దానిదైనను కాకుండ చెరిసగము చేయుమనెను." అందుకు రాజు "బ్రదికియున్న బిడ్డను ఎంతమాత్రము చంపక మొదటిదాని కియ్యుడి, దాని తల్లి అదే అని తీర్పు తీర్చెను" (1 రాజులు 3:24-27).

ఈ తీర్మానానికి ఫలితంగా, మనం యిలా చదువుతాం: "అంతట ఇశ్రాయేలీయులందరును రాజు తీర్చిన తీర్పును గూర్చి విని న్యాయము విచారించుటయందు రాజు దైవజ్ఞానము నొందినవాడని గ్రహించి అతనికి భయపడిరి" (1 రాజులు 3:28).

మూడవది, ఇతరులకు విద్య నేర్పుటలో సొలొమోను జ్ఞానియైయున్నాడు. "జ్ఞాన సాహిత్యము" అని మనము పిలిచేదానికి అతడు పితామహుడైయున్నాడు. మనం యిలా చదువుతాం,

దేవుడు జ్ఞానమును బుద్ధిని వర్ణింప శక్యము కాని వివేచనగల మనస్సును సొలొమోనునకు దయచేసెను. ... అతడు సమస్తమైన వారికంటెను ... జ్ఞానవంతుడై యుండెను గనుక అతని కీర్తి చుట్టునున్న జనములన్నిటిలో వ్యాపితమాయెను (1 రాజులు 4:29-31).

"మూడువేల సామెతలు చెప్పెనని, వెయ్యిన్ని ఐదు కీర్తనలు రచించెనని" లేఖనము మనకు తెలుపుతుంది (1 రాజులు 4:32). మూడువేల సామెతలలో కేవలం మూడవ వంతు మాత్రమే భద్రం చేయబడ్డాయ్. మనలో ఎక్కువ మంది ఈ క్రింద కోట్ చేయబడిన లేక వ్యక్తపరచబడినవాటిని వినియుంటారు:

బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు (సామెతలు 22:6).

నీ బాలురను శిక్షించుట మానుకొనకుము. బెత్తముతో వాని కొట్టినయెడల వాడు చావకుండును (సామెతలు 23:13).

> గొప్ప ఐశ్వర్యముకంటె మంచి పేరును వెండి బంగారములకంటె దయయు కోరదగినవి (సామెతలు 22:1).
>
> త్వరగా కోపపడువాడు మూఢత్వము చూపును ... (సామెతలు 14:17).
>
> సోమరీ, చీమలయొద్దకు వెళ్ళుము. వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము (సామెతలు 6:6).
>
> బహుమంది చెలికాండ్రు గలవాడు నష్టపడును. సహోదరునికంటెను ఎక్కువగా హత్తియుండు స్నేహితుడు కలడు (సామెతలు 18:24).

సొలొమోను యొక్క 1,005 కీర్తనలు అంత ఎరుకైనవి కావు. అయితే కీర్తన 127 ఒక మాదిరియైయుంది. 1, 2 వచనాలను గమనించు:

> యెహోవా ఇల్లు కట్టించనియెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే. యెహోవా పట్టణమును కాపాడనియెడల దాని కావలి కాయువారు మేలుకొనియుండుట వ్యర్థమే. మీరు వేకువనే లేచి చాల రాత్రియైన తరువాత పండుకొనుచు కష్టార్జితమైన ఆహారము తినుచునుండుట వ్యర్థమే. తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చుచున్నాడు.

మొత్తంమీద, పాత నిబంధనలో సొలొమోను మూడు పుస్తకాలను వ్రాశాడు: అతని కీర్తనలతో పాటు సామెతలు, ప్రసంగి, పరమగీతము వ్రాశాడు. అతడు చెట్లన్నిటిని గూర్చియు, జంతు పెంపకమును గూర్చియు వ్రాశాడు (1 రాజులు 4:33, 34).

*నాలుగవది, దేవుని మహిమపరచుటలో అతడు జ్ఞానియైయుండెను.* దేవుని నామము ఘనపరచడానికి అతడు గొప్ప దేవాలయమును కట్టినందుకు ఎల్లప్పుడు తెలియబడినవాడై ఉన్నాడు. అది అతని తండ్రియైన దావీదు యొక్క కలయై ఉంది. అతడు దేవునికి మందిరము కట్టుటకు అనుమతింపబడలేదు. ఏలయనగా అతని చేతులు రక్తముతో తడిచాయి. అందువలన ఆ పని సొలొమోను మీద పడింది. అది బహు గొప్ప ప్రయాసయై ఉంది. అందులో ముప్పైవేలమంది ఇశ్రాయేలీయులు ఉపయోగించబడ్డారు, లక్షయాభైవేల మంది కనానీయులు పనిలో పెట్టబడ్డారు. చెప్ప శక్యము కానంత ప్రశస్తమైన లోహాలు రాళ్ళు ఆ పనిలో వినియోగించబడ్డాయి. ఈ కట్టడ నిర్మాణ కార్యక్రమము యొక్క బహు విశేషమైన గుణలక్షణం మొదటి రాజులు 6:7లో కన్పిస్తుంది: "అయితే మందిరము కట్టు సమయమున అది ముందుగా సిద్ధపరచి తెచ్చిన రాళ్లతో కట్టబడెను, మందిరము కట్టు స్థలమున సుత్తె గొడ్డలి మొదలైన యినుప పనిముట్ల ధ్వని యెంత మాత్రమును వినబడలేదు."

చివరిగా, ఏడు సంవత్సరాల తరువాత దేవాలయం సిద్ధం చేయబడింది. ఆలయ ప్రతిష్ఠ 1 రాజులు 9 మరియు 1 దినవృత్తాంతములు 5లో దాఖలు చేయబడియుంది. ఈ సందర్భంలో సొలొమోను జనులను ఉద్దేశించి ప్రసంగించాడు. దేవుని మహిమ *దేవాలయాన్ని నింపింది.* సొలొమోను యొక్క జీవన వృత్తి అత్యధికమైన స్థాయిని

చేరుకుంది. ఏదియేలాగున్నా, ఈ శిఖరాగ్రమందు రాబోవునది కూడ సూచింపబడినట్టు కన్పిస్తుంది. దేవుడు సొలొమోనుకు మరల ప్రత్యక్షమై యిలా చెప్పాడు,

> నా సముఖమందు నీవు చేసిన ప్రార్థన విన్నపములను నేను అంగీకరించితిని, నా నామమును అక్కడ సదాకాలము ఉంచుటకు నీవు కట్టించిన యీ మందిరమును పరిశుద్ధపరచియున్నాను; నా దృష్టియు నా మనస్సును ఎల్లప్పుడు అక్కడ ఉండును. నీ తండ్రియైన దావీదు నడిచినట్లు నీవును యథార్థహృదయుడవై నీతినిబట్టి నడచుకొని, నేను నీకు సెలవిచ్చినదంతటి ప్రకారము చేసి నా కట్టడలను విధులను అనుసరించిన యెడల నీ సంతతిలో ఒకడు ఇశ్రాయేలీయులమీద సింహాసనాసీనుడై యుండక మానడని నీ తండ్రియైన దావీదునకు నేను సెలవిచ్చియున్నట్లు ఇశ్రాయేలీయుల మీద నీ సింహాసనమును చిరకాలమువరకు స్థిరపరచుదును. అయితే మీరేగాని మీ కుమారులే గాని యేమాత్రమైనను నన్ను వెంబడించుట మాని, నేనిచ్చిన ఆజ్ఞలను, కట్టడలను అనుసరింపక యితరమైన దేవతలను కొలిచి పూజించినయెడల నేను ఇశ్రాయేలీయుల కిచ్చిన ఈ దేశములో వారిని ఉండనియ్యక వారిని నిర్మూలము చేసి, నా నామమునకు నేను పరిశుద్ధపరచిన యీ మందిరమును నా సముఖములోనుండి కొట్టివేసెదను; ఇశ్రాయేలీయులు సర్వజనములలో చెదరిపోయి సామెతగాను హేళనగాను చేయబడుదురు. ఈ మందిరమార్గమున వచ్చువారందరును దానిచూచి, ఆశ్చర్యపడి ఇసీ, యని – యెహోవా ఈ దేశమునకును ఈ మందిరమునకును ఈలాగున ఎందుకు చేసెనని యడుగగా జనులిట్లందురు – ఐగుప్తు దేశములోనుండి తమ పితరులను రప్పించిన తమ దేవుడైన యెహోవాను వారు విడిచి యితర దేవతలను ఆధారము చేసికొని కొలిచి పూజించుచు వచ్చిరి గనుక యెహోవా ఈ కీడంతయు వారిమీదికి రప్పించియున్నాడు (1 రాజులు 9:3–9).

సొలొమోనుకును, ఇశ్రాయేలు ప్రజలకును దేవుడు చెప్పినదేమంటే, మీరు తొలిగిపోయినట్లయితే, “మీరు లేచినది ఎంత గొప్పగాను, వీక్షణీయముగాను ఉన్నదో మీ పతనము కూడ ఆలాగే ఉంటుంది!”

క్లుప్తంగా చెప్పాలంటే, *తను దేవునికి లోబడిన విషయములలో* సొలొమోను జ్ఞానియైయున్నాడు. తత్ఫలితంగా, అతని కీర్తి వ్యాపించింది. అతని రాజ్యము ఎలాగుందో షేబ దేశపు రాణి సందర్శించినప్పుడు చెప్పింది, “... నేను వచ్చి కన్నులారా చూడక మునుపు ఆ మాటలను నమ్మకయుంటిని; ఉన్నదానిలో సగమైనను నాతో చెప్పబడలేదని యిప్పుడు నేను తెలిసికొనుచున్నాను. నీ జ్ఞానమును నీ భాగ్యమును నేను వినినదానిని బహుగా మించియున్నవి” (1 రాజులు 10:7).

అలెగ్జాండర్ వైట్ యిలా వ్రాశాడు:

> పరిశుద్ధుడైన ఏ యువకుడైన ఎప్పుడైన దేవుని రాజ్యమును ఆయన నీతిని మొదట వెదకి, అప్పుడు అవన్నియు తాను అనుగ్రహింపబడిన యెడల అది సొలొమోను అంటే ... అతడు దాన్ని సాధించి అంతకు మునుపే పరిపూర్ణుడైనట్లు ఎవని గూర్చి అయిన ఎప్పుడైన చెప్పబడితే అది సొలొమోను అంటే ... ప్రతివానిని హెచ్చరించుటకు ప్రతి మనుష్యునికి ఉపదేశించుటకు జీవితమను సాగరములో ప్రకాశించుచున్న లైట్‌హౌస్ ఎప్పుడైన నిలుపబడియుంటే, అది సొలొమోను “పాపము ఎక్కడ విస్తరించునో అక్కడ

కృపయు అధికముగా విస్తరించును" అని ఏ బిడ్డ యొక్క జన్మనుగూర్చి అయిన ఎప్పుడైన చెప్పబడియుంటే అది తప్పకుండ సొలొమోను యొక్క అనుగ్రహములపైననే అయి ఉంటుంది.

## మహా అవివేకి

ఇంత ఘనమైన ఆరంభం తరువాత సొలొమోను జీవన వృత్తి యొక్క ముగింపు సంవత్సరాలు నిశ్శబ్దంగా గతించిపోవాలని ఒకడు శోధింపబడతాడు. వాస్తవానికి 1, 2 దినవృత్తాంతములు కేవలము కేవలము అదే చేస్తాయి, కాని ఇక్కడ దేవుడు మనకొక పాఠాన్ని యిస్తున్నాడు. సొలొమోను యొక్క ఆరంభ జీవితం మత్తయి 6:33 ఉదాహరణయై ఉంటే – "దేవుని రాజ్యమును ఆయన నీతిని మొదట వెదకుడి; అప్పుడు అవన్నియు మీ కనుగ్రహింపబడును" – అతని తరువాత జీవితము 1 కొరింథీయులకు 10:12 ఉదాహరణయై ఉంటాది: "... తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడిపోకుండునట్లు చూచుకొనవలెను." సొలొమోను యొక్క గొప్ప జ్ఞానానికి వ్యతిరేకంగా, అతని అవివేకమును కూడ మనము గుర్తించవలసియుంటుంది.

*మొదటిగా, సొలొమోను స్వార్థపరత్వంనందు అవివేకియైయున్నాడు.* దేవునికంటె అతడు తన్నుతాను హెచ్చుగా నిల్పుకొన్నాడు. అతని రాజ నగరును నిర్మించుకొనుటలో పదమూడు సంవత్సరాలు గడిపాడు. మన కాలాన్ని హెచ్చించటం మన ప్రాధాన్యతలకు సూచనయై ఉంటే, దేవుని యొక్క గంభీరమైన దేవాలయము కట్టడానికి ఏడు సంవత్సరాలు గడిపినవాడు మహిమాయుక్తమైన తన రాజ నగరు నిర్మాణముకొరకు దాదాపు రెండంతలు సమయాన్ని హెచ్చించాడు. ఈ చిన్న సామెత – సొలొమోనుది కాదు – శ్రేష్ఠంగా చెప్తుతుంది: తనలో తాను చుట్టబడినవాడు అందమైన చిన్న మూటగా చేసికొంటాడు.

*రెండవది, రాజీపడడంలో అతడు అవివేకి అయ్యాడు.* దేవాలయం తరువాత సొలొమోను అన్య దేవతలకు బలిపీఠాన్ని కట్టించాడు. ఈ "జ్ఞాని" అనే రాజు క్రింద తన తండ్రి బహు ఆసక్తితో అణచివేసిన విగ్రహారాధనను దేవుని నివాస స్థలము ప్రక్కనే స్థాపింపబడింది! "రాజీ పడటం విజయానికి రహస్యమని నేను చెప్పబడ్డా." ఏది యెలాగున్నా, లోక జ్ఞానులచే చేయబడిన కొన్ని రాజీలు వారి అవివేకము యొక్క ప్రేత్యక ఉదాహరణలుగా నిలిసాయి. సారాయి త్రాగిన కొందరు "క్రైస్తవ" వ్యాపారులు దాన్ని ఆతిథ్యమిస్తూ త్రాగుడు పార్టీలకు హాజరవ్వటాన్ని గూర్చి ఆలోచించు. కొందరైతే వారి వద్ద కొనుగోలు చేయువారికి లేక పని చేయువారికి సారాయిని బహుమానంగా కూడ పంపుతారు.

*మూడవది, వివాహములో సొలొమోను అవివేకి అయి ఉన్నాడు.* అతనికి 700 మంది భార్యలు, 300 మంది ఉపపత్నులు ఉండిరి. ఈ భార్యలు అతని హృదయాన్ని దేవుని యొద్దనుండి త్రిప్పివేసారు:

> సొలొమోను అనేకమంది పరస్త్రీలను మోహించి ... జనులు మీ హృదయములను తమ దేవతలతట్టు త్రిప్పుదురు గనుక వారితో సహవాసము చేయకూడదనియు, వారిని

> మీతో సహవాసము చేయనియ్యకూడదనియు ... సొలొమోను వృద్ధుడైనప్పుడు అతని భార్యలు అతని హృదయమును ఇతర దేవతలతట్టు త్రిప్పగా అతని తండ్రియైన దావీదు హృదయమువలె అతని హృదయము దేవుడైన యెహోవాయెడల యథార్థము కాకపోయెను. సొలొమోను అష్తారోతు అను సీదోనీయుల దేవతను మిల్కోము అను అమ్మోనీయుల హేయమైన దేవతను అనుసరించి నడిచెను. ఈ ప్రకారము సొలొమోను యెహోవా దృష్టికి చెడు నడత నడిచి తన తండ్రియైన దావీదు అనుసరించినట్లు యథార్థహృదయముతో యెహోవాను అనుసరింపలేదు. సొలొమోను కెమోషు అను మోయాబీయుల హేయమైన దేవతకును మొలెకు అను అమ్మోనీయుల హేయమైన దేవతకును యెరూషలేము యెదుటనున్న కొండమీద బలిపీఠములను కట్టించెను. తమ దేవతలకు ధూపము వేయుచు బలుల నర్పించుచుండిన పరస్త్రీలైన తన భార్యల నిమిత్తము అతడు ఈలాగు చేసెను (1 రాజులు 11:1–8).

దేవుని ఆలయము నిర్మించినవాడు ఆలాటి స్థితికి ఎప్పుడైన ఎలా దిగిపోతాడు? రాజకీయపరంగా ఏది క్షేమం కలిగిస్తుంటుందో దానినంతటిని అతడు చేసాడు. తన చుట్టునున్న మహా బలవంతులును, మహా ధనవంతులైనవారితో వియ్యమంది ఫరో కుమార్తెలకును, ఐగుప్తునకును తన్నుతానే కుదువపెట్టుకున్నాడు. "అంతము సాధనాన్ని న్యాయమని చూపుతుందని" నమ్మేవారిలో అతడు మొదటివాడు కాడు, కడపటివాడును కాడు. "అవిశ్వాసులతో తోడుగా ఉండకూడదని" మనం హెచ్చరింపబడుతున్నాం. "నీతికి దుర్ణీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు?" అని అపొస్తలుడైన పౌలు అడుగుతున్నాడు (2 కొరింథీయులకు 6:14). ఆలాగు బంధింపబడి ఉండటం అజ్ఞానం ("అసమానంగా కాడివేసికోవద్దు," KJV). స్నేహంలో, వ్యాపార సంఘాల్లో, ప్రత్యేకించి వివాహంలో – అనేక పరిధులలో యిలా బంధింపబడటం అజ్ఞానమౌతుంది. క్రైస్తవ యువకుడు క్రైస్తవేతర యువతిని పెండ్లిచేసికోవటం తరచుగా విభాగింపబడిన కుటుంబం యొక్క పరిధిలో తన్నుతాను కనుగొంటాడు. తన జతనుండి ప్రేమపూర్వకమైన ఆధారమును (సపోర్టు) పొందినప్పుడు క్రైస్తవ జీవితం జీవించడం కష్టమైయుండదు. ఎందుకంటె వారిద్దరు ఒకే గమ్యాన్ని పంచుకొంటారు. పరలోకము చేర ప్రయత్నించడానికి – తన పిల్లలను ఆ దిశలో నడిపించడానికి – జంటలో ఒకరి కోర్కెకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు ఆ ప్రయాస బహు కష్టంగాను, విచారకరంగాను ఉంటుంది.

*నాలుగవది, సంతోషాన్ని, సొత్తును వెదకడంలో సొలొమోను అవివేకియై ఉన్నాడు.* ద్రాక్షారసములోను, స్త్రీలలోను, గీతంలోను అక్షరార్థంగా అతడు సంతోషాన్ని వెదకాడే గాని; దాన్ని కనుగొనలేకపోయాడు. ఎట్టకేలకు, అతడు భ్రమలో పడిపోయాడు. తన మహా గొప్ప సొత్తు సామాగ్రిలను సంతోషాన్ని వెదకడంలో తన ప్రయాస అంతయు వ్యర్థమైనట్లు గ్రహించాడు. "సమస్తము వ్యర్థము" అని అతడు ప్రసంగి 1:2లో ప్రకటించాడు.

సొలొమోను "దానినంత" కలిగియున్నట్టు కనిపిస్తుంది. ఇక్కడ ఎంతటి అపాయము లున్నాయ్! "ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుటకంటె సూది బెజ్జంలో ఒంటె దూరుట సులభమని" యేసు చెప్పారు (మార్కు 10:25). అనేక మంచి వస్తువులు అనేక మంది జనులను నాశనం చేస్తాయ్. అనేక రకములైన సొత్తులను సంపాదించిన తరువాత వదంతులు సహితము న్యాయము చేయలేనంత ఆస్తిని సంపాదించుకొన్న

తరువాత చనిపోయేటప్పుడు సొలొమోను తన వెనుక ఏమి విడిచిపెట్టాడు? ఆ సమస్తాన్ని. ఆస్తిలో ఏవిధమైన భద్రతయు కనిపించదు. సొలొమోను ఈ సమస్తము సమకూర్చుకొనిన ఐదేండ్ల తరువాత ఐగుప్తు రాజు వచ్చి దానినంతటిని కొల్లగొట్టాడు.

*ప్రాథమికంగా, దేవునికి లోబడకుండుటలో సొలొమోను అవివేకియై ఉన్నాడు.* అతని అవిధేయత తనను తన దేశాన్ని బాధించింది. సొలొమోను "అత్యంత విలాసము లలో మునిగిపోవుటవలన క్షీణించినవాడై, తన వెనుక తన ఖజానాను పేదరికంలో దించినవాడై, అసంతృప్తిచెందిన జనులతోను ఊగిసలాడుతున్న సామ్రాజ్యాన్ని విడిచి" చనిపోయినట్టు ఒక వ్యక్తి అన్నాడు. నిజంగా ఏమి జరుగబోతుందని దేవుడు సొలొమోనును హెచ్చరించాడో అదే జరిగింది. అతని కుమారుని వద్దనుండి రాజ్యం విభాగింపబడటానికి దేవుడు అనుమతించాడు (1 రాజులు 11:9-13). రాజ్యము విభజనను ఆ మీదట చెరను అనుభవించవలసి వచ్చింది. "మునికోలలకు ఎదురు తన్నుట కష్టమని" తన మార్పుకు ముందు అపొస్తలుడైన పౌలు నేర్చుకున్నట్టు దేవుని ఉపదేశమునకు ఎదురు తన్నడం కష్టమని ఇశ్రాయేలీయులు కనుగొన్నారు (అపొస్తలుల కార్యములు 26:14).

## ముగింపు

సొలొమోను ఎక్కువగా ఏమైయున్నాడు? జ్ఞానియా అవివేకియా? రక్షించబడ్డాడా లేక నశించిపోయాడా? అతని తలలోనే యుద్ధం జరుగుతుంది. పునరుత్థాన దినమున సొలొమోను యొక్క పటాన్ని ఒక ఇటలీ చిత్రకారుడు చిత్రించాడు. ఆ చిత్రంలో ఆత్మ యొక్క రెండు విధానాలపై అనుమానాస్పదంగా సొలొమోను చూస్తున్నాడు. కొందరి నిత్యజీవపు మార్గంలోను యితరులు వారి చీకటి శిక్షావిధి అనే మార్గాల్లో ఉన్నారు. తాను ఏ గుంపుకు చేరినవాడో నిశ్చయత లేనివాడైయున్నాడు. ప్రజల మనస్సులో ఉన్న సందేహాన్ని విధి సంగ్రహం చేస్తుంది.

వ్యక్తిగతంగా సొలొమోను యొక్క మారుమనస్సుకు ప్రసంగి గ్రంథం రుజువని నేను ఎల్లప్పుడు నమ్ముతాను. అయినా, అంత అధికారాన్ని తప్పుగా ఉపయోగించటం ఎంత గొప్ప విపత్తో! అతడు మారుమనస్సు పొందిన అతని ఆత్మ రక్షింపబడిన చెరుపు జరిగిపోయింది. ఇశ్రాయేలు నాశన మార్గంలో ఉంది. "నీ బాల్య దినములందు నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొమ్ము" అని సొలొమోను మనలను హెచ్చరించడంలో ఆశ్చర్యం లేదు (ప్రసంగి 12:1).

నీ జీవితాన్ని యిప్పుడే దేవునికి సమర్పించుటవలన నీ జ్ఞానాన్ని కనుపరచు. సొలొమోనుకంటె గొప్పవానివైపు తిరుగు (లూకా 11:31). ఆయనకు నమ్మకమైన సేవ కొనసాగించుటలో సొలొమోను కంటె నీవు జ్ఞానివైయున్నట్టు నిన్ను నీవే రుజువుపర్చుకో.

**నేర్చుకోవలసిన పాఠము:**
**ప్రతి నిర్ణయము చేయుటలో దేవుని**
**నడిపింపుకొరకు చూడు.**

# “రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?”

## జేమ్స్ డబ్ల్యు. నికోల్స్

మాసిదోనియా పట్టణమైన ఫిలిప్పీలో అది అర్ధరాత్రి. రోమా చెరసాలను కాపలా కాయువానికిని, చెరసాలలో ఉన్నవారికిని అది వింత రాత్రి. ఎందుకంటె చెరసాలలోనున్న యిద్దరు వారి గతిని గూర్చి దిగులుపడటం, వారిని కొట్టినవారిని శపించటం, వారి గాయములను బట్టి ఏడ్చేదానికి బదులు - వారు కీర్తనలు పాడుచు వారి దేవునికి ప్రార్థిస్తున్నారు. కేవలం ఇది అసాధారణమైన రాత్రి అయివుండేది. అయితే గొప్ప భూకంపం చెరసాల యొక్క పునాదులను వణికించింది, తలుపులను తెరిచింది, చెరలోనున్న ప్రతివాని బంధకాలను ఊడేలా చేసింది. చెరసాల నాయకుడు నిద్రనుండి మేలుకొల్పబడినవాడై, భయముతో కబళించబడ్డాడు. ఖైదీలు తప్పించుకొని పోయినట్టు తెరువబడిన తలుపులు అతనికి సూచించాయి. కలతతో నింపబడిన ఆ రాత్రి శిఖరాగ్రం చేరుకున్నట్టు చెరసాల నాయకునికి కన్పించింది. ఖైదీలు పారిపోవటంతో మరణం అతని కొరకు వేచియుంది. ఖైదీల స్వాతంత్ర్యము కొరకు అతని ప్రాణము పరిహారంగా చేయబడుతుంది.

ఏదియెలాగున్నా, ఖైదీలు తప్పించుకొని పోలేదు లేకా చెరసాల నాయకుడు తన ప్రాణం తీసికొంటే తప్పించుకోడానికి సరియైన మార్గం ఏర్పడుతుందని వారు ఊపిరి సల్పకుండ వేచియుండలేదు గదా. లేదు, చెరసాల నాయకుని చేతిలో కత్తిని ఆపేలా వారు కేక వేయుటచేత ఆ వింత మనుషులు మరి ఎక్కువ వింతగా కనిపించారు. వెంటనే, దీపం తెప్పించి పౌలు, సీలలు అనబడే ఆ మనుషుల కాళ్లమీద అతడు పడ్డాడు. “అయ్యలారా, రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను” అనే బహుగా ప్రాముఖ్యమైన ప్రశ్నను అతడు వారిని అడిగాడు (అపొస్తలుల కార్యములు 16:30). అతడు ఖైదీల దయమీద ఉన్నాడు గనుక తన వ్యక్తిగతమైన క్షేమంకొరకు అతడు వారిని అడిగినట్టు కొందరు చెప్పవచ్చు. ఆ పరిశోధించే ప్రశ్నను అడగటానికి ఏమి బుద్ధి పుట్టించిందో కాని, ప్రాణముగల రక్తమును ప్రసరణ చేసే గుండెకంటే లోతుగా పౌలు, సీలలు అతనికి జవాబిచ్చారు. తన ఆత్మ యొక్క రోగములను కుదిర్చి శాశ్వతంగా రక్షించబడే జవాబును వారు అతనికిచ్చారు.

“రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?” అనేది మానవజాతి ఎన్నడూ అడిగేదాని కంటె బహు గొప్ప ప్రశ్నయై ఉంది. అది గొప్పది ఎందుకంటె అది అత్యున్నతమైన జీవిని గుర్తిస్తుంది. ఆయన దానికి జవాబు చెప్పగలడు. అది గొప్ప ప్రశ్న ఎందుకంటే నిరీక్షణకొరకు వెదకే అణకువ గల స్వభావాన్ని సూచిస్తుంది. ఆరంభంనుండి మానవుని పాప మార్గము ఈ ప్రశ్న వేదనపడుతున్న హృదయాలను కలవరపర్చింది. నరజాతి భూ

నివాసము చేయక మానేవరకు, "రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?" అని బిగ్గరగా అరచేవరకు ప్రజలు కదిలింపబడాలి. అనేక జవాబులు యివ్వబడ్డాయి; విపత్తు ఏమంటే వ్యర్థమైన నిరీక్షణ ద్వారా ఆత్మల నాశనానికి ముద్రవేసే అనేకమైన తప్పుడు జవాబులివ్వబడ్డాయి. "రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?" అనే ప్రశ్న నా ఆత్మను ఎంతగా కదిలిస్తుందంటే అద్భుతమైన రక్షకుని పెదవులనుండి కాక లేదా దేవుని పరిశుద్ధ వాక్యాన్ని దాఖలు చేసిన దైవప్రేరేపితులగు ఆయన రాయబారుల మాటలనుండి కాకపోతే నేను సంతృప్తిపరచబడను.

ఏదో భయానకమైన స్థితినుండి తప్పించుకోటానికి ఆత్మ వేసే కేక "రక్షింపబడడానికి" ఏ అనిశ్చయమైన మాటలు ఒప్పించవు. మరణానంతరం ఏమి వేసియున్నదో అనేదాని గురించి శతాబ్దాలు తరబడి నరుడు కలత చెందియున్నాడు. "మరణమైన తరువాత నరులు బ్రదుకుదురా" అని యోబు అడిగాడు (యోబు 14:14). రాత్రిని పగలు వెంబడించునంత నిశ్చయముగా మరణము జీవముచేత వెంబడింపబడుతుందని నమ్మకుండ ఏ పురుషుడు, స్త్రీ, బాలుడు, బాలిక దేవుని వాక్యాన్ని చదివి దాన్ని నమ్మరు మరియు జీవితం పరలోకంలోనైన నరకములోనైన గడపవలసియుంది అని నమ్మకుంటే దేవుని వాక్యాన్ని చదవరు. మన పరిశీలన ఏమంటే పరలోకపు అగ్నిని తప్పించుకొని పరలోకపు ద్వారాల గుండా ప్రవేశించడానికి ఏమి చేయాలో నేర్చుకోవటమే. మనము శ్రద్ధగా కలసి చదువుదాం – మనుష్యుల మాటలు కాదు, కాని దేవుని పరిశుద్ధ వాక్యము సత్యము పాప బంధకాల్లోనుండి మనలను విడిపిస్తుంది అని ఎరగాలి. దేవుని వాక్యము తేటైనది. కాని ప్రజలు రక్షణ కొరకు నిరీక్షణ లేని మానవుల సంకల్పాలలో కూరుకొనిపోయారు. మనుష్యునితో దేవుడు వ్యవహరించడానికి సంబంధించిన పరపక్ష ద్వేషాలు తప్పుడు ఉద్దేశాలు, మూఢ నమ్మకాలు తుడిచివేయబడటం కష్టమైన అవసరమై ఉంది. మన రక్షణకు సంబంధించిన ప్రశ్న తేలికగా భావించుటకు జీవితము చాల కొద్దిది, నిత్యత్వము బహు దీర్ఘమైయింది. నరకపు మంటలు బహుగా వేడైనవి.

"రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?" అనే పరిశోధించే ఆలోచనకు జవాబు క్రీస్తునందుంది. సిలువ దాని సందేశము మాత్రమే నిరీక్షణను ప్రసాదించగలవు. త్రోవ తప్పిన మానవుని పాపములు తుడిచివేయబడునట్లు దేవుని చిత్త ప్రకారము కల్వరిలో క్రీస్తు తన రక్తాన్ని ధారపోసాడు. సిలువను, సిలువపై కార్చబడిన రక్తాన్ని వెలుపల ఉంచే ఏ ఏర్పాటును లేక సంకల్పానైనా ప్రకటించడానికి గాని లేక వ్రాయడానికి గాని గడిపే ఏ సమయమైన విలువైంది కాదు. కల్వరిలో క్రీస్తు మనలను కొని మన రక్షణను సాధ్యం చేసాడు. మన రక్షణకు కర్త దేవుడు, దాన్ని పలికేవాడు క్రీస్తు, దాని వెల యేసు రక్తము. తన కుమారునిచే దేవుడు ఏది ఆజ్ఞాపించినా అది పవిత్రమైయింది. రక్షించబడడానికి గాను దేవుడు మననుండి కోరునది ఏమి?

మొదట, అద్భుతమైన ప్రేమ గాథకు మనుష్యులు తమ హృదయాన్ని తెరవాలి, క్రీస్తు ద్వారా నిరీక్షణాధారమైన గొప్ప మాటలు వినాలి, మనమెరుగని రక్షకుని యొద్దకు ఆకర్షింపబడటం అసాధ్యం. రోమా 10:17లో పౌలు యిలా అన్నాడు, "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును." తన విమోచనలో

విశ్వాసము మానవ భాగమైయున్నట్టు ఏ క్రమమును కాదననేరదు. క్రీస్తు వాక్యము వినుటవలన విశ్వాసము కలుగునని పౌలు చెప్పాడు. శ్రద్ధగాను, యథార్థముగాను దేవుని వాక్యాన్ని వినుటవలననే గాని మానవ విన్నపమువలనగాని మానవునికి నేరుగా దేవుని వరమువలననే గాని అది రాదు.

కొందరు వినడానికి నిరాకరిస్తారు. లేదా వారు దేన్ని వినగోరుతారో దాన్నే వింటారు. వారి దురద చెవులు వినగోరిన దానికి ఒక లేఖన భాగాన్ని రెండు ముక్కలుగా పంచటంలో వారికి మనో వ్యాకులత ఏమి ఉండదు. పౌలు తిమోతిని యిలా హెచ్చరించాడు: “ఎందుకనగా జనులు హిత బోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసుకొని, సత్యమునకు చెవి నియ్యక కల్పనా కథలవైపునకు తిరుగు కాలము వచ్చును” (2 తిమోతి 4:3, 4). మన చెవులు ఎంత గట్టిగా మూసికొన్న తీర్పు, పరలోకము, నరకము అనే వాస్తవాలను తుడిచివేయలేము.

ఎలా వినాలో యితరులకు తెలియదు. లేఖనముల విభజనలు గాని, అవి మనకు ఎలా వర్తిస్తాయో కాని తెలియదు. పౌలు తిమోతితో యిలా చెప్పాడు, “దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము” (2 తిమోతి 2:15). సత్య వాక్యమును “సరిగా ఉపదేశించుట” గాదు మూల భాషలో సత్య వాక్యమును “సరిగా విభజించుట” అని వుంది. లేఖనాలను వివేశించినట్లయితే, దేవుని వెదకే మన ప్రయాసలో తప్పిపోయినవారమౌతాం.

వినగోరియు వినలేకపోయినవారు బహు దైన్యమైన స్థితిలో వుండవచ్చు. వారి చెవులు తప్పు సిద్ధాంతమనే గుబిలితో నింపబడ్డాయి. వారి తప్పు భావాలను ప్రక్కన పెట్టేంతవరకు దేవుని వాక్యాన్ని వారు వినలేరు. ఈ శ్రోతలలో ఎవరివలెనైనను మనముండ కూడదని మనఃపూర్వకమైన నా ప్రార్థనయై ఉంది. “నేను సత్యాన్ని ఎరుగ గోరతాను, నేను తప్పయినట్లయితే ఏది రైటో తెలిసికొనగోరతాను. ఇది నేనెరిగినప్పుడు దానికి లోబడే ధైర్యము, అణకువ నాకుండాలని ప్రార్థిస్తాను” అనేది దేవుని వాక్యము పట్ల మన స్వభావమైయుండాలి.

దేవుని వాక్యాన్ని యథార్థంగా వినుటనుండి మాత్రమే రక్షించబడు విశ్వాసాన్ని పెంచుకోగలం. “రక్షింపబడుటకు నేనేమి చేయాలి?” అనే ప్రశ్నకు జవాబుగా దేవుడు యిలాటి విశ్వాసాన్ని ఆజ్ఞాపించాడు. విశ్వాస విషయంలో తబ్బిబ్బు చేయబడి ప్రజలు తప్పుగా నడిపింపబడ్డారు. విశ్వాసంతో మాత్రమే మనము రక్షింపబడతామని ఒక వ్యక్తి ఉపదేశించాడు. క్రియలవలన మాత్రమే రక్షించబడతామని మరియొకడు ఉపదేశించాడు. దేవుని ఏర్పాటులో వీటిలో ఏదియు భాగము కాదని, ఒకని జన్మకు ముందుగానే రక్షణకో, శిక్షకో మనుష్యుడు నిర్ణయించబడ్డాడని వేరొకడన్నాడు. ఈ తత్వశాస్త్రాలు మానవ సిద్ధాంతాలు ఏ నిరీక్షణను యివ్వలేవు. మోషేకు, ఏలీయాకు క్రీస్తు స్థాయిలో సమానమైన అధికారాన్ని కట్టబెట్ట చూచినందుకు రూపాంతరపు కొండమీద దేవుడు పేతురును గద్దించాడు. “ఈయన నా ప్రియ కుమారుడు ఈయనయందు నేనానందించుచున్నాను.

ఈయన మాట వినుడి" అని ఆయన ఆజ్ఞాపించాడు (మత్తయి 17:5). ఆ మాటలను మనం లక్ష్యపెట్టాలి. మోషే, ఏలీయాలు క్రీస్తు స్థాయికి లేవకుండినట్లయితే తప్పక దైవ ప్రేరేపితులు కాని మత స్థాపకులు ఆ స్థాయికి రానేరరు. మన ప్రభువును రక్షకుడునైన క్రీస్తువారి మాటలనే ఆలకించవలసియుంది.

వినుటవలన ఆయన ఆజ్ఞలకు లోబడునట్లు మన విశ్వాసము బలమైనదైయుండాలి. అలాటి విశ్వాసము లేకుండ మనము రక్షింపబడము. "నేను క్రీస్తునందు నమ్మిక యుంచాను, అయితే ఆయన ఆజ్ఞాపించినవన్నియు చేయుటకు ఆయన నిజంగా ఎదురు చూస్తాడని నేను నమ్మను" అని కొందరంటారు. అది బైబిలు యొక్క రక్షించు విశ్వాసము కాదు. నీవు ఒక లోతైన బావిలో ఉన్నావని తప్పించుకొనే మార్గం లేదని ఊహించు. దాని గోడలు పైకెక్క జాలనంత నిలువగా ఉన్నాయి. అంధకారపు లోయలో బురదలో చావటానికి జోగుతున్నావ్. అప్పుడు ఒకడు ఆ ప్రక్కకు వచ్చి నీ మీద దయ చూపాడు. అతడు బావిలోనికి తొంగి చూచి అతన్ని రక్షిస్తానని కేకవేసాడు. అతడేమి చెప్పిన నీవు చేస్తానన్నావ్. రక్షణ కొరకైన మన అన్వేషణయు అట్టిదే. క్రీస్తు ఎందుకు ఆజ్ఞాపించారో అనేది నశించినవాని ప్రశ్న కాదు. దాన్ని అంగీకరించి లోబడటమే. మన ఆత్మ రక్షణ కొరకు దేవుని చిత్తమును ఎరగటానికి, దానికి లోబడటానికి మన విశ్వాసము మనలను కదిలించాలి. హెబ్రీయులకు 11:6 యిలా అంటుంది, "విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా."

క్రొత్త నిబంధన యొక్క రక్షించు విశ్వాసములో విధేయత చేర్చబడింది. యోహాను 3:36లో క్రీస్తు యిలా అన్నారు, "కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్య జీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును." ఇక్కడ "విశ్వాసము," "విధేయత" అనే పదాలను ప్రభువు పర్యాయ పదాలుగా ఉపయోగించాడు. ఒకని ఆత్మను సేవించు విశ్వాసము కార్యమునకు ఉద్దేశమును కలిగించునదైయుంటుంది.

కొరింథులోని సమాజ మందిరములో పౌలు సువార్తను ప్రసంగించునప్పుడు సమాజ మందిరపు అధికారియైన క్రిస్పు మార్చబడ్డాడు. ఈ మార్పును లూకా రిపోర్టు చేసినప్పుడు కేవలము విశ్వసించినట్లు మాత్రమే తెలిపాడు: "ఆ సమాజమందిరపు అధికారియైన క్రిస్పు తన యింటివారందరితో కూడ ప్రభువునందు విశ్వాసముంచెను ..." (అపొస్తలుల కార్యములు 18:8). క్రిస్పు క్రైస్తవుడవ్వటంలో ఏమి చేసాడు. అతడు తన పాపముల విషయమై మారుమనస్సు పొందాడా? మారుమనస్సును గూర్చి ఏమి చెప్పబడలేదు. అతడు విశ్వసించాడు; క్రిస్పు యొక్క మార్పును గూర్చి అపొస్తలుల కార్య గ్రంథమంతటిలో చెప్పబడింది అదే. ఆ మార్పులో క్రిస్పు ఏదైన చేసియున్నట్లయితే, అతని విశ్వాసమందు యితర చర్యలన్నియు చేర్చబడ్డాయన్న వాస్తవాన్ని మనము అంగీకరించాలి. తరువాత, కొరింథీ క్రైస్తవులకు పౌలు ఉత్తరం వ్రాస్తూ మనుషుల పేర్లు ధరించినందుకు వారిని గద్దించాడు. నేడు అలాటి గద్దింపు మనకు ఎంతగా అవసరమైయుంది! తమ పేరున

వారు పిలువబడకుండునట్లు తాను ఎక్కువ మందికి బాప్తిస్మమియ్యనందుకు సంతోషించాడు:

> క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీకొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా? నా నామమున మీరు బాప్తిస్మము పొందితిరని యెవరైనను చెప్పకుండునట్లు క్రిస్పునకును గాయియుకును తప్ప మరి యెవరికిని నేను బాప్తిస్మమియ్యలేదు. ... (1 కొరింథీయులకు 1:13–16).

పౌలు క్రిస్పుకు బాప్తిస్మమిచ్చాడు, అయితే అతడు కేవలము విశ్వసించినట్లు మాత్రమే అపొస్తలుల కార్యము చెప్పుతుంది. "విశ్వాసమనేది" బాప్తిస్మముతోపాటు పూర్ణమైన మార్పు అంతటిని అందులో చేర్చబడియున్నట్టు ఇది తప్పక సూచిస్తుంది.

"అయ్యలారా, రక్షించబడుటకు నేనేమి చేయవలెను" అని ఫిలిప్పీ చెరసాల నాయకుడు పౌలు సీలల యెదుట సాగిలపడి అడిగినప్పుడు వారిలా సమాధానం చెప్పారు, "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురు" (అపొస్తలుల కార్యములు 16:31). రక్షింపబడుటకు ఏమి చేయాలో ఒక మనుష్యుడు ఇక్కడ అడుగుతున్నాడు. విశ్వసించమని చెప్పబడ్డాడు 34వ వచనంలో మనము చూచే మనుష్యుడు ఏ మాత్రము వణకుతున్నవాడు కాడు. అతడు రక్షింపబడ్డాడు గనుక ఆనందిస్తున్నాడు 31, 34 వచనాల మధ్య విశ్వసించుమనే ఆజ్ఞకు జైలు అధికారి లోబడ్డాడు. విశ్వసించుట అనే విధానంలో అతడేమి చేసాడో 32, 33 వచనాలలో మనము చూడగలము:

> అతనికిని అతని ఇంటనున్న వారికందరికిని దేవుని వాక్యము బోధించిరి. రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసికొనివచ్చి, వారి గాయములు కడిగెను; వెంటనే అతడును అతని ఇంటివారందరును బాప్తిస్మము పొందిరి.

ఇప్పుడు కథ యావత్తును చూద్దాం. అతడు వాక్యం విన్నాడు దేవునియందు నమ్మిక యుంచేలా ఆ వాక్యమతనిని నడిపించింది. విశ్వసించడంలో అతడు మారుమనస్సు పొందాడు. వారి గాయములను కడుగుటలో ఇది రుజువుపర్చబడింది. అతడు వెంటనే బాప్తిస్మము పొందినట్లు మనం చదువుతాం. ఎంతో తరచుగా అపార్థం చేయబడే ఈ లేఖన భాగంలో సైతం విశ్వసించటంలో మార్పు చెందే విధానమంతా చేర్చబడింది.

అలాటి కార్యం కలిగించే విశ్వాసాన్ని మనం ఎలా పొందుతాం దానికొరకు ప్రార్థించుటవలన కాదు, ఏదో ఒక అద్భుతమైన విధానంలో కాదు కాని దేవుని వాక్యం వినుటవలననే జ్ఞాపకముంచుకో. బైబిలు యొక్క రక్షించే విశ్వాసము విధేయతకు మనుష్యులను నడిపించే విశ్వాసమైయుంది. హెబ్రీయులకు 5:9 యిలా అంటుంది, "తనకు [క్రీస్తుకు] విధేయులైనవారికందరినికిని నిత్య రక్షణకు కారకుడాయెను."

నీవు దేవునియందు విశ్వాసము ఉంచి ఆయన చిత్తానికి సంపూర్ణమైన విధేయతను కనుపరచేవా? దేవుని యొద్దకు వచ్చి ఆయన పరిశుద్ధ వాక్యాన్ని విశ్వసించి నీ అతిక్రమముల విషయమై మారుమనస్సు పొంది ఆయన కుమారుని దివ్యమైన నామాన్ని

ఒప్పుకొన్నావా? బాప్తిస్మమనే నీటి సమాధియందు పాతిపెట్టబడడంవల్ల గొఱ్ఱెపిల్ల యొక్క రక్తమందు నీ పాపములను ఎందుకు కడిగివేసికోకూడదు. అప్పుడు క్రీస్తేసునందు నూతన జీవానికి లేపబడతావ్. అది నీవు ఈ దినాన చేయవా? మా ప్రార్థన నీ కొరకును, నీ నిత్య గమ్యంకొరకును వుందని జ్ఞాపకముంచుకో.

---

This lesson was adapted from "What Must I Do To Be Saved?" and "Saving Faith," two lessons in a printed series of *Herald of Truth* radio broadcasts. Reprinted by permission. James W. Nichols, G. K. Wallace, and C. E. McGaughey, *The Churches of Christ Salute You* (Abilene, Tex: Beacon Publications, 1953), 91-98.

# “రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?”

## (భాగము 2)

### జేమ్స్ డబ్ల్యు. నికోల్స్

ఎవని జీవితములోనైన దుఃఖము, ఒక సమయంలో విపత్తుగా కనిపిస్తుంది, అయితే దుఃఖము యొక్క లోతులోను, నిరాశలోను అనేకమైన శ్రేష్ఠమైనవి కల్పించబడ్డాయి. దైవచిత్తానుసారమైన దుఃఖములో కూడ అదే జరుగుతుంది. జీవితాలను మార్చే దుఃఖము కొరకు పౌలు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాడు. కొరింథులోనున్న క్రైస్తవులకు అతడీలాగు తెలియజేసాడు,

> మీరు దుఃఖపడితిరని సంతోషించుట లేదుగాని మీరు దుఃఖపడి మారుమనస్సు పొందితిరని యిప్పుడు సంతోషించుచున్నాను. ఏలయనగా ఏ విషయములోనైనను మావలన మీరు నష్టము పొందకుండుటకై, దైవచిత్తానుసారముగా దుఃఖపడితిరి. దైవ చిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును; ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోకసంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును (2 కొరింథీయులకు 7:9, 10).

దేవుని విమోచనా సంకల్పములో దుఃఖము యొక్క స్థానాన్ని పరీక్షించుదాం. గత పాఠంలో క్రొత్త నిబంధనలోని రక్షించు విశ్వాసము యొక్క ప్రాధాన్యతను ఆలోచించాం. రక్షించు విశ్వాసము క్రియలు చేయు విశ్వాసమైయున్నది. మార్పు చెందుటలో గల పనులకు వేరుగా అది మృత విశ్వాసమౌతుంది. “క్రియలు లేని విశ్వాసము మృతము” అని యాకోబు అన్నాడు (యాకోబు 2:26). వాస్తవము యొక్క చెల్లుబడికి కేవలము మానసిక అంగీకారము రక్షించు విశ్వాసమైయుంది. “దయ్యములును నమ్మి వణకుచున్నవి” అని యాకోబు మనకు గుర్తుచేసాడు (యాకోబు 2:19). ఈవిధంగా రక్షించు విశ్వాసము గడియారమును పోలియుంది. నా గడియారమునకు వెనుక భాగాన్ని ఊడదీసి లోపల పనులను గుర్తించగలము. అనేక భాగాలున్నాయ్. అయితే అవన్నియు ఒక గడియారమౌతుంది. గడియారపు పనులలో అన్నిటిని – లేక భాగాన్ని నేను తీసినట్లయితే ఆ గడియారము పనికిరానిదౌతుంది. అలాగే విశ్వాసము యొక్క క్రియలను నేను తొలగించినట్లయితే అది మృత విశ్వాసమౌతుంది: అది వట్టిది ఖాళీ గడియారము ఎంత

నిష్ప్రయోజనమైయిందో, మానసిక అంగీకారాన్ని "విశ్వాసమని" కొందరు పిలుస్తారు, కాని ఆలాటి విశ్వాసము ఖాళీ గడియారమువలె పనికిరానిదై ఉంటుంది.

ఆయన కృప కనికరములకు తోడుగా రక్షణను పొందటానికి సజీవమైన పనిచేసే విశ్వాసాన్ని దేవుడు అధికారపూర్వకంగా కోరుతున్నట్టు మనం కనుగొంటాం. గనుక, నశించిన మానవునికి యివ్వబడిన ఆజ్ఞలను కనుగొంటానికి దేవుని వాక్యాన్ని పరిశోధించాలి. దేవుని ఏర్పాటు ఆదినుండి ఎలా ఉందంటే, మనలను రక్షించడానికి ఆయన సగముకంటె ఎక్కువ దూరము వచ్చిన – ఆయన ఆజ్ఞలకు లోబడుట ద్వారా – ఆయన కృపను అంగీకరించటానికి మనం ఆయనను చేరుకోవాలి. వాక్యానికి మన హృదయాలు తెరిచి దేవుని ఆజ్ఞలను విని లోబడడానికి త్వరపడాలని నా ప్రార్థనయై ఉంది.

మనమింకను పాపులమైయుండగా క్రీస్తు మనకొరకు చనిపోయినందున (రోమా 5:8), మన ఒప్పుదలను నిజమైన మారుమనస్సు వెంటనే వెంటాడాలి. "ఆయన ఉన్నాడని తన్ను వెదకువారికి ఆయన ఫలమిచ్చువాడని" (హెబ్రీయులకు 11:6) మనం గుర్తించాలి, అయినప్పటికి తనకవిధేయులైనవారికిని నిరాకరించివారికిని పగతీర్చుకొనువాడని కూడ గుర్తించాలి (2 థెస్సలొనీకయులకు 1:7, 8). ఈ విశ్వాసానికి వచ్చుటలో మనకు హృదయ మార్పు కలగాలి. మన పాపములనుండి మరలి వాటియందు యిక ఎన్నడును నడువ కూడదనే తీర్మానానికి రావాలి. మారుమనస్సుకు పాపక్షమాపణను కొందరు తబ్బిబ్బు చేస్తారు. మారుమనస్సు మన భాగమును, రక్షణలో పాపక్షమాపణ దేవుని భాగమై యున్నట్టు మనం జ్ఞాపకం చేసికోవాలి. మన హృదయంలో పాపము నిలిచియుండి దాని విషయములో అతిశయించునప్పుడు క్రైస్తవ్యానికి మనం మార్చబడలేం. మార్పు పొందారు అనే విధానంగుండా పోయిన అనేకులు ఎన్నడూ మార్పు చెందలేదని నేను చెప్పడానికి విచారిస్తున్నాను. ఎందుకంటె వారు ఎన్నడూ హృదయపూర్వకంగా మారుమనస్సు పొందలేదు. "మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును ఆలాగే నశింతురని" క్రీస్తు జనసమూహాలతో చెప్పారు (లూకా 13:3).

మారుమనస్సు యొక్క ప్రాముఖ్యతను అన్ని తరములలోని ప్రజలు చూచినట్టు గోచరిస్తుంది. యోబు కాలంలో సహితం మారుమనస్సు యొక్క అవసరతను జనులు గ్రహించారు. యోబు పాపమునుబట్టి శ్రమ అనుభవిస్తున్నట్టు అతని స్నేహితులు భావించారు. వారిలో ఒకడు జోఫర్, అతని మారుమనస్సుకు పిలుచుటవలన యోబు శ్రమలను పోగొట్టేలా సహాయపడ ప్రయత్నించాడు: "నీవు నీ మనస్సును తిన్నగా నిలిపిన యెడల నీ చేతులు ఆయనవైపు చాపినయెడల పాపము నీ చేతిలోనుండుట చూచి నీవు దాని విడిచినయెడల నీ గుడారములలోనుండి దుర్మార్గతను నీవు కొట్టివేసినయెడల" (యోబు 11:13, 14) బైబిలులోని అతి ప్రాచీనమైన రచనలోనుండి మారుమనస్సుకు యింతకంటె శ్రేష్ఠమైనదాన్ని మనం కనుగొనలేం.

పాత నిబంధనలో మారుమనస్సు యొక్క అనేక సంఘటనలను మనం కనుగొనగలం; కాని క్రొత్త నిబంధనకు తిరిగినప్పుడు నూతన దినం వస్తుందని ముందుగా చెప్పటానికి దిఙ్మండలముపై మొదటి కాంతి కిరణము ప్రత్యక్షమైనట్లు మారుమనస్సును గూర్చిన

ప్రకటనను మనం చూస్తాం. ప్రభువునకు ముందుగా వచ్చినవాడైన యోహాను యూదయ అరణ్యంలో జనసమూహములకు ప్రసంగించుచు, “పరలోకరాజ్యము సమీపించియున్నది, మారుమనస్సు పొందుడి” అని చెప్పాడు (మత్తయి 3:2). “మారుమనస్సునకు తగిన ఫలములు ఫలించుడి” అంటూ యిచ్చిన అతని హెచ్చరిక కేకను మనం వినగలం (లూకా 3:8). దేవుని కుమారుడు జనుల మధ్య సంచరించుచూ అదే హెచ్చరికను తీసికొని, “పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడి” అనే మాటలను మనం వినగలం (మత్తయి 4:17). మిగిలిన ఆయన భూనివాస కాలమునకు $3^1/_2$ సంవత్సరాలు – క్రీస్తు తన శిష్యులతో ప్రజలు మారుమనస్సు పొందుటకు పిలుపునిస్తూ వెళ్లాడు. ఆయన పని ముగించిన తరువాత – కల్వరి సిలువపై మరణము అనుభవించి మూడవ దినమున మరణమును జయించి సమాధినుండి బయటకు వచ్చిన తరువాత – తండ్రి యొద్దకు ఆయన ఆరోహణము కాక ముందు, ఆయన యీలాగు చెప్పుట వింటాం: “క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలోనుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయనపేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది” (లూకా 24:46, 47).

ఏర్పరచబడిన జనులకు ఆయన ఈ మాటలు పలికిన తరువాత, ఆయన మేఘముల మీద పరలోకమునకు ఆరోహణమగుచుండగా వారు చూచారు. తనకాజ్ఞాపింపబడినట్టే ఆ జనము యెరూషలేమునకు వెళ్లారు. “సర్వసత్యములోనికి వారిని నడిపించే” (యోహాను 16:13) వాగ్దానము చేయబడిన శక్తికొరకు వారు వేచియున్నారు, వారు దేవుని ప్రార్థించారు. పెంతెకొస్తు దినమున వారందరు (అపొస్తలులు) కూడియుండగా దేవుని ఆత్మ వారిమీదికి దిగి వచ్చాడు. యేసు వారికి ఏమి చేయ నాజ్ఞాపించాడో దాన్ని జరిగించడానికి దైవికమైన శక్తిచే వారు బలపరచబడ్డారు. యేసు వారికేమి చెప్పారు? “... యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడాలి అని చెప్పారు” (లూకా 24:47). అప్పుడు, ఆత్మయొక్క శక్తితో వారు ప్రసంగింపనారంభించారు. అద్భుతమైన ప్రసంగాన్ని పేతురు ప్రసంగింపగా కూడి వచ్చిన జనసమూహం విన్నారు. జనులు అతని మాటలు విన్నప్పుడు రక్షకుని చంపినట్లు వారు గుర్తించారు. మనం యిలా చదువుతాం,

> వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని – “సహోదరులారా, మేమేమి చేతుమని” పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు – “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు” (అపొస్తలుల కార్యములు 2:37, 38).

క్రీస్తు ఏమి చేయ నాజ్ఞాపించారో ఖచ్చితంగా దానినే ఆరంభించారు: “ఆయన నామమున మారుమనస్సు పాపక్షమాపణయు” ప్రసంగించారు. ఆత్మచే నడిపింపబడిన అపొస్తలులు సరియైన మాటలను సరియైన విధానంలో నిశ్చయంగా చెప్పారు. “మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి”

అని పేతురు చెప్పాడు. అందువలన నా స్నేహితులారా, ఆతురతతో ఎదురు చూస్తున్నవారికి ఆనాడు చెప్పినట్టు, "మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" అని నేడు ఒప్పింపబడిన ఆత్మలకు మనం చెప్పినప్పుడు నిశ్చయంగా మనము తప్పు చేయలేదు.

బాప్తిస్మమువలె పాపక్షమాపణకు దేవుని సంకల్పంలో మారుమనస్సు నాడు నేడు అవసరమే. మారుమనస్సు జీవితాన్ని క్రమపరుస్తుంది. తన మనస్సులో సరియైన మార్గానికి ఒక వ్యక్తిని అది త్రిప్పుతుంది. క్రీస్తు చిత్తానికి బాప్తిస్మము విధేయతా కార్యమైయుంది. ఏ పాపములనుండి విశ్వాసి క్షమాపణ పొందుతాడో అది నిజమైన మారుమనస్సుతో సంబంధం కలిగియుంటుంది.

మారుమనస్సు అంటే ఏమిటి? రోమా 2:4లో యిలాగంటుంది, "దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదువా?" దేవుని దయవలన మారుమనస్సు పొందేలా మనం నడిపింపబడతాం అని ఈ వచనంనుండి నేర్చుకుంటాం. దేవుని అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తు జీవిత, మరణములయందు దేవుని దయయు ఆయన మంచితనమును బయలుపరచబడుతున్నాయ్. పరిపూర్ణుడైనవాని జీవితాన్ని మనం పఠిస్తుండగా, ఆయన భూసంబంధమైన యాత్ర ద్వారా ప్రత్యక్షపరచబడి పరిశుద్ధత యొక్క సౌందర్యాన్ని మనం చూస్తాం. మనము ఆయనను కల్వరివరకు వెంబడించి అక్కడ ఆయన మన పాపముల నిమిత్తము మరణించడాన్ని చూస్తాం. దానినిబట్టి పేద పాపులు రక్షింపబడినవారై దేవుని పిల్లలయ్యే అవకాశం ఏర్పడింది. ఇంతటి ప్రేమా ప్రకాశాన్ని ఎందుకు కలిగియున్నాడు. అట్టి మంచితనాన్ని ఆయన ఎందుకు ప్రదర్శిస్తున్నాడు. మనము చదివిన లేఖన భాగమునుండి జవాబు తిరిగి వస్తుంది: "దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నది."

2 కొరింథీయులకు 7:9, 10లోని పౌలు మాటలను జ్ఞాపకం చేసికొందాం: "దుఃఖపడి మారుమనస్సు పొందితిరని యిప్పుడు సంతోషించుచున్నాను; ..." విమోచించు ప్రేమయొక్క గాథ ప్రజల హృదయాలను సహజంగానే తాకుతుంది. దేవుని వాక్యము ప్రజలను దైవచిత్తానుసారమైన దుఃఖానికి నడిపింప ఉద్దేశింపబడింది, దైవచిత్తానుసారమైన దుఃఖము మారుమనస్సును పుట్టిస్తుంది, మారుమనస్సు లేకుంటే ప్రజలు నశిస్తారు. ఆ నశించిపోయే, నిత్య మరణాన్ని పాప మానవుడు తప్పించుకోడానికి సాధ్యమయ్యే మార్గాన్ని చేయడానికి యేసు చనిపోయారు. ఈ విధంగా "ఆయన మొదట మనలను ప్రేమించెను గనుక మనము ఆయనను ప్రేమిస్తున్నాం" (1 యోహాను 4:19).

మన పతనమునుండి, దైవచిత్తానుసారమైన దుఃఖము మారుమనస్సు కాదు, కాని అది మారుమనస్సుకు నడిపిస్తుందని మనం తీర్మానించాలి. అంతేగాక సంస్కరణ మారుమనస్సు కాదు, కాని అది మారుమనస్సు యొక్క ఫలితమని మనం తీర్మానిస్తాం. అప్పుడు, మారుమనస్సు అంటే ఏమి? జవాబు చెప్పక ముందు కొన్ని లేఖనాలను గమనించుదాం:

> “మీకేమి తోచుచున్నది? ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. అతడు మొదటివాని యొద్దకు వచ్చి – కుమారుడా, నేడు పోయి ద్రాక్షాతోటలో పని చేయుమని చెప్పగా వాడు – పోను అని యుత్తరమిచ్చెను గాని పిమ్మట మనస్సు మార్చుకొని పోయెను. అతడు రెండవవానియొద్దకు వచ్చి ఆ ప్రకారమే చెప్పగా వాడు – అయ్యా, పోదుననెను గాని పోలేదు. ఈ యిద్దరిలో ఎవడు తండ్రి యిష్ట ప్రకారము చేసినవాడని వారినడిగెను” (మత్తయి 21:28–30; KJV).

చేయను అని చెప్పిన అతని కుమారుడు తన మనస్సు మార్చుకొని దాన్ని చేసినట్టు మనం గ్రహిస్తాం. మారుమనస్సు అంటే అదని యేసు చెప్పారు. ఆయన యింకను యిలా అన్నారు,

> నీనెవెవారు యోనా ప్రకటన విని మారుమనస్సు పొందిరి గనుక విమర్శ సమయమున నీనెవెవారు ఈ తరమువారితో నిలువబడి వారిమీద నేరస్థాపన చేతురు. ఇదిగో యోనాకంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు (మత్తయి 12:41).

నీనెవె మనుష్యులను గూర్చి యేసు ఏమన్నారు? “యోనా ప్రకటన విని మారుమనస్సు పొందారు.” యోనా ఏమి చేసాడో అతనిచే యివ్వబడిన సందేశాన్ని చూద్దాం: “… వారు, తమ చెడు నడతలను మానుకొన్నారు …” (యోనా 3:10).

మారుమనస్సును గూర్చి యేసు ఏమి ఆలోచిస్తున్నారో యిప్పుడు మనకు తెలుసు: ప్రజలు తమ చెడు నడతలనుండి తిరిగారు. సంస్కరణ చెడు నడతనుండి తిరుగుటకు ఫలితమైయుంది; ఇది మారుమనస్సు యొక్క ఫలితం. అప్పుడు, మారుమనస్సనేది చెడు నడతను విడిచిపెట్టుటకంటె శ్రేష్ఠముగా ఉండాలనే చిత్తము యొక్క తీర్మానమును హృదయము యొక్క మార్పునైయుంది.

మారుమనస్సు పొంది పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందాలని పాపులు ఆదేశింపబడ్డారు. దుష్ట మార్గాలను విడచి హృదయాలు మార్చుకొని మేలుగా చేయుటకు తీర్మానించుకొన్నవారై పాపపరిహారము లేక క్షమాపణ కొరకు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందాలని చెప్పబడ్డారు (అపొస్తలుల కార్యములు 2:38). బాప్తిస్మము పొందిన విశ్వాసులు పాపము చేసే అవకాశం ఉంది. వారలా చేసినప్పుడు, వారికి పరిహారము కొరకు మారుమనస్సు చేర్చబడింది. విశ్వసించి బాప్తిస్మము పొందిన సీమోను పాపము చేసినప్పుడు పేతురు ఇలా అన్నాడు, “కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సునొంది ప్రభువును వేడుకొనుము; ఒకవేళ నీ హృదయాలోచన క్షమింపబడవచ్చును” (అపొస్తలుల కార్యములు 8:22).

త్రోవ తప్పిన దేవుని బిడ్డ కనికరము క్షమాపణ అనేవాటి కొరకు వేడుకొనక ముందు అతడు మారుమనస్సు పొందవలెను. త్రోవ తప్పిన పరిశుద్ధుడు చెడుగును విడచి శ్రేష్ఠముగా చేయ తీర్మానించుకొన్నవాడై క్షమాపణకొరకు దేవుని సింహాసనాన్ని సమీపింపక ముందు అతని ఉద్దేశాన్ని మార్చుకోవలసి ఉంటుంది. క్షమా చట్టానికి అతడు యిష్ట పూర్వకంగా లోబరచుకొన్నట్టయితే అతని క్షమించుటకు దేవుడు వాగ్దానం చేసాడు.

మనలను రక్షించుటకు దేవుని సంకల్పమందు పాపముల విషయమై మారుమనస్సు పొందుట ఒక భాగమై ఉన్నందువలన, ప్రతి పాపమునుండి మరలి ఆయన ప్రేమ ఆజ్ఞలను వెంటాడుదుము. మీ హృదయపు తలుపునొద్దకు దేవుని వాక్య పఠనము దైవ చిత్తానుసారమైన దుఃఖమును తేవాలని మా ప్రార్థన. అప్పుడు, దుఃఖ సాగరంలో నీ జీవితాన్ని క్రీస్తునొద్దకు నడిపించుకొందువు గాకా. మారుమనస్సు పొందలేని ఆత్మ దౌర్భాగ్యమైనది. "దేవా నేను తప్పు చేసాను. నన్ను క్షమించండి. నేను మార్చుకొంటాను" అనే మాటలను కొన్ని పెదవులు పలుకనేరవు. అది ఎంత దుఃఖకరమైనది. దావీదు మాటల్లో నేడు నీవు యిలా చెప్పాలని నా ప్రార్థనయైయుంది,

> దేవా, నీ కృపచొప్పున నన్ను కరుణింపుము నీ వాత్సల్య బాహుళ్యముచొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము. నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము. నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి. నా పాపమెల్లప్పుడు నా యెదుటనున్నది. నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసియున్నాను. నీ దృష్టియెదుట నేను చెడుతనము చేసియున్నాను. కావున ఆజ్ఞ యిచ్చునప్పుడు నీవు నీతిమంతుడవుగా అగపడుదువు తీర్పు తీర్చునప్పుడు నిర్మలుడవుగా అగపడుదువు (కీర్తనలు 51:1–4).

ఆయనయందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, ఆయనయందలి నీ విశ్వాసాన్ని ఒప్పుకొని, బాప్తిస్మము పొందుటవలన నేడు క్రీస్తు నొద్దకు వచ్చుటకు తీర్మానించుకో.

---

This lesson was adapted from "Godly Sorrow," part of a printed series of *Herald of Truth* radio broad-casts. Reprinted by permission. James W. Nichols, G. K. Wallace, and C. E. McGaughey, *The Churches of Christ Salute* You (Abilene, Tex.: Beacon Publications, 1953), 99-103.